# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త


మంగళవారం 23, జులై 2024 16 పేజీలు




# గోదావరి కన్నెర్ర!

- భద్రాద్రి వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక దాటి ప్రవాహం
- పలు చోట్ల రాకపోకలకు బ్రేక్
- వరద పరిస్థితిని పరిశీలించిన మంత్రి పొంగులేటి
- అధికారులతో సమీక్ష
- ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం

2వ పేజీలో...





భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం ఏజెన్సీలో గోదావరి ఉరకలు పెడుతోంది. వరద ఉధృతితో డేంజర్‌జోన్‌లో భద్రాచలం చిక్కుకుంది. క్షణం క్షణం వరద పెరుగుతున్న నేపథ్యంలో ఏజెన్సీలో సర్వత్రా ఆందోళనలు అలుముకుంది. భద్రాచలం పుణ్యక్షేత్రం వద్ద సోమవారం ఉదయం 9 గంటలకు 47.30 అడుగులు ఉన్న గోదావరి మధ్యాహ్నం 2 గంటలకు 48 అడుగులకు చేరుకుంది. 11,44,645 క్యూసెక్కుల వరద నీరు నీటిని భద్రాచలం నుంచి దిగువ భాగానికి డిశ్చార్జ్ అవుతుంది. భద్రాచలం వద్ద 45 అడుగులకు గోదావరి చేరుకోవడంతో రెండవ ప్రమాద హెచ్చరికను జిల్లా అధికార యంత్రాంగం జారీ చేసారు. సోమవారం రాత్రి 8 గంటలకు 51.2 అడుగులకు గోదావరి చేరుకుంటుందని సీడబ్ల్యూసీ ఇప్పటికే వెల్లడించింది. మంగళవారం ఉదయం నాటికి మరింత గోదావరి పెరిగే



## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించండి

అధికారులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశాలు

## పోలీసులకు సలాం

2వ పేజీలో...

గర్భిణీతో పాటు శిశువుకు చేదోడు

వాగు దాటించి .. హాస్పిటల్‌కు తరలింపు









- ప్రభుత్వ శాఖలకు తక్షణ సాయంగా రూ.8కోట్లు
- ముఖ్యమంత్రి ఆమోదంతో విడుదల
- పెదవాగు విధ్వంసానికి ఇంజనీర్లే కారకులు
- రాఘవరెడ్డి ట్రస్ట్ ద్వారా ఆర్థిక చేయూత
- మంత్రి పొంగులేటి



2వ పేజీ...

## వరద బాధితులకు ఇందిరమ్మ ఇళ్ళు

అశ్వారావుపేట రూరల్ : ప్రభాతవార్త

అశ్వారావుపేట మండల వరదబాధితులకు ఇందిరమ్మ ఇళ్ళ కోటాలో మొదటి ప్రాధాన్యత ఇస్తామని







# గోదావరి కన్నెర్ర...!

**(మొదటి పేజీ తరువాయి..)**

అవకాశం ఉందని, మూడవ ప్రమాద హెచ్చరికను దాటి గోదావరి ప్రవహించవచ్చుని తెలుస్తోంది. ఇప్పటికే భద్రాచలం పట్టణంలో గోదావరి కరకట్ట ప్రాంతం నీడితో నిండిపోయింది. స్నానఘట్టాలు, కళ్యాణకట్ట జలమయమైంది. దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల రోడ్డుపై వరద నీరు చేరకుంది. సున్నంబట్టి, బైరాగులపాడు గ్రామాలకు వెళ్ళే రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో ఆయా గ్రమాఆలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాతానికి తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. 53 అడుగులకు గోదావరి చేరుకుంటే దుమ్ముగూడెం మండలంలో తూరుబాక, రేగుబల్లి, గంగోలు ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరుకుంటుంది. అదే జరిగితే భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి. చర్ల మండలంలో కూడా వరద ఉధృతి పెరుగుతోంది. సోమవారం తాలిపేరు ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు చేరుకోవడంతో 25 గేట్లు పైకెత్తి 43,715 క్యూసెక్కుల వరద నీటిని దిగువ భాగానికి విడిచిపెట్టారు. చర్ల మండలంలో దండుపేట, వీరాపురం గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఇదిలా ఉండగా భద్రాచలానికి కూతవేటు దూరంలో ఉన్న ఆంధ్ర నెల్లిపాక రహదారి మార్గంలో ప్రధాన రోడ్డుపైకి వరద నీరు చేరుకోవడంతో ఏపీ, తెలంగాణ రాకపోకలు స్థంభించాయి. సోమవారం ఉదయం నుంచి కూడా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో కుండపోత వానలు కురిసాయి. జిల్లాలోని ములకలపల్లిలో 9.3, భద్రాచలంలో 7.8, లక్ష్మీదేవిపల్లిలో 4.8, చంద్రుగొండలో 4.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

గోదావరి వరదలు మూడో ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహించే అవకాశం ఉందని సమాచారం. భద్రాచలానికి ఎగువ భాగంలో ఉన్న పేరూరు వద్ద గోదావరి నెమ్మదిగా రేసింగ్‌లో ఉంది. కాళేశ్వరం వద్ద గోదావరి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. దుమ్ముగూడెం, భద్రాచలం వద్ద గోదావరి రైజింగ్‌లో ఉంది. కూనవరం వద్ద శబరి తగ్గుముఖం పట్టినట్లు సమాచారం.

53 అడుగులు దాటిన తరువాత గోదావరి తగ్గే అవకాశం ఉందని సమాచారం.

# వరద బాధితులకు ఇందిరమ్మ ఇళ్ళు

**(మొదటి పేజీ తరువాయి..)**

రాష్ట్ర రెవెన్యూ-గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. సోమవారం ఆయన ప్రకృతి పీడిత ప్రాంతాల్లో పర్యటించి, రూ.8లక్షలకు పైగా ఆయన సొంత డబ్బుని తాత్కాలిక సాయంగా అందించడం విశేషం. ఈ సందర్బంగా ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ ఎవరైతే ఈ విపత్తుల్లో నీడ కోల్పోయారో వారందరికీ ప్రభుత్వ గృహాల నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు ఇస్తామన్నారు. ఆగష్టు చివరికల్లా ఇళ్ళ నిర్మాణం కూడా పూర్_యిపోతుందన్నారు. అదేవిధంగా మేకలు-గొర్రెలకు రూ.3000, పాడిపశువులకు రూ.10000లు అందేలా ఏర్పాట్లు చేశామన్నారు. విద్యుత్‌షాక్‌తో మరణించిన మురళి కుటుంబానికి ప్రస్తుత సాయంతో పాటు ఆ శాఖనుంచి రూ.5లక్షల పరిహారం అందుతుందన్నారు. ఈ ఉప్పెనలో ముఖ్యంగా విద్యుత్, పంచాయితీరాజ్, ఆర్‌అండ్‌బి శాఖలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, అందుకోసం ట్రాన్స్‌కోకి 3.50కోట్లు, పంచాయితీరాజ్‌కోసం రూ.50 లక్షలు, రహదారులు భవనాల విభాగానికి రూ.2.50కోట్లు మొత్తంగా రూ.8.50కోట్ల నిధులను ప్రాథమిక అవసరాలకోసం మంజూరు ఇస్తున్నామని, ముఖ్యమంత్రి తో తాను మాట్లాడి ఆయన హామీ కూడా తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. వరదల్లో చిక్కుకున్న 41మంది కూలీలను రక్షించడంలో ఆంధ్రప్రదేశ్ పాత్ర శ్లాఘనీయమన్నారు. ఈ వార్త తెలిసిన సమయంలో సహచార మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క తామంతా ఒకేచోట ఉన్నామని, అందరం సమన్వయంతో పనిచేశామని చెప్పుకున్నారు. పెదవాగు ప్రాజెక్ట్ తెగిపోవడంలో ఇంజనీర్ల నిర్లక్ష్యం చాలా ఉన్నదని, ఈమధ్యనే కోటిన్నర నిధులతో గేట్లు బాగుచేసినా, మూడవ గేటు తెరుచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. అంతేకాకుండా డ్యాం సామర్థ్యానికి మించి వరద వచ్చినందున ప్రాజెక్ట్ మొత్తం ఎర్త్‌బండ్ మీద నుంచి ఐదుగంటలకు పైగా నీరు పారి బలహీన పడిన దరిమిలా గండిపడిందన్నారు. ఈ ప్రాజెక్ట్ లబ్ది 85శాతానికి పైగా ఆంధ్రాలో ఉన్నా, వారు తమ వాటా నిధులను ఇవ్వడంలేదన్నారు. రాష్ట్రం విడిపోయి పదేళ్ళు గడిచినా దీని సంక్షేమానికి చేసిందేమీ లేదని నొచ్చుకున్నారు. రైతు రుణమాఫీ విషయాలను పునరుద్ఘాటిస్తూ ఈవిషయంలో సంపూర్ణంగా మాట నిలబెట్టుకుంటామన్నారు. తమ తండ్రి రాఘవరెడ్డి పేరిట ఏర్పాటుచేసిన ఛారిటీనుంచి తమ సొంత డబ్బుని కూడా ఈరోజు బాధితులకు అందించామని, పూరిళ్ళు పోయినవారికి రూ.10వేలు, పక్కా గృహాలకు రూ.5వేల చొప్పున సాయం చేస్తున్నామని, ఎంఎల్ఏ, తహశీల్దార్ల పర్యవేక్షణలో ఈ పంపకాన్ని పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా బాధితులందరినీ ఆదుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమాలను పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి.రమేష్ నిర్వహించగా పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కొత్తూరు గుమ్మడవల్లి గ్రామాల్లో మంత్రి పర్యటన జరిగింది.

# పోలీసులకు సలాం

**-మీ సేవలు మరువలేం**

**గర్భిణీతో పాటు శిశువుకు చేదోడు**

**-వాగు దాటించి .. హాస్పిటల్‌కు తరలింపు**

**-తల్లి, బిడ్డ క్షేమం ..**

**-శభాష్ పోలీసు అంటూ కృతజ్ఞతల వెల్లువ**







**చర్ల, ప్రభాతవార్త :**

ఓ నిండు గర్భిణీ పురిటి నొప్పులతో ప్రసవ వేదన .. అంతలోనే నెలల నిండకుండానే ప్రసవం .. మరోవైపు జోరు వాన .. పొంగి ప్రవహిస్తున్న వాగు .. ఎలాగైనా హాస్పిటల్‌కు చేరుకోవాలి .. ఏ చేయాలో తెలియని పరిస్థితి మదిలో ఒకటే ఆందోళన ... మనస్సులో కుల దేవతను తలుసుకుని ఒకటే ప్రార్ధన .. దేవుడు మొర ఆలకించాడేమో ... సాయం అందించేందుకు మీమున్నాం అంటూ ముందుకు వచ్చారు పోలీసులు .. ఈ ఘటన ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్ జిల్లా నంబి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలలోకి వెళితే .. నంబి గ్రామానికి చెందిన మడ్వి జాగి నెలలు నిండకుండానే ప్రసవం అయింది. తల్లి, బిడ్డ ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ యజమాని, బంధువులు ఆందోళన చెందారు. గ్రామస్తులద్వారా విషయం తెలుసుకున్న కెరవు 196 సీఆర్‌పీఎఫ్ క్యాంపు పోలీసులు 205 కోబ్రా సిబ్బంది వారిని సమీపంలో ఊసురు హాస్పిటల్‌కు తరలించేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో నంబి ఊసూరు మధ్యలో నంబిధార నది ఉధృతంగా ప్రవహిస్తుంది. వారిని నది దాటించేందుకు వారి దోనె తయారు చేసే దానికి తాళ్ళు కట్టి వాగు దాటించారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి తల్లి బిడ్డను వాగు దాటిస్తున్న తీరును చూసిన గ్రామస్తులు, కుటుంబసభ్యులు ఆపదలో ఉన్న తల్లిబిడ్డను రక్షించేందుకు పోలీసులు చేసిన సేవలను ఎప్పటికి మరువలేం అని అన్నారు. ఎంతో శ్రమకోర్చి ఎట్టకేలకు తల్లి బిడ్డలను ఊసూరు ప్రాథమిక వైద్యశాలకు తరలించారు. దీంతో తల్లి బిడ్డ క్షేమం ఆపదలో తమకు సాయం అందించిన గర్భిణీ స్త్రీ భర్త మడ్వి అండ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు.



# లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**బిఆర్ఎస్ అధ్యక్షులు తాత మధుసూదన్**

**కార్పొరేషన్, జులై 22, ప్రభాతవార్త:**



నగరంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తాత మధుసూదన్ వారి సిఫార్సు మేరకు మంజూరైన 16లక్షల 25వేల రూపాయలు విలువగల 54 సీఎం సహాయ నిధి చెక్కులను వివిధ లబ్దిదారులకు సోమవారం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అనారోగ్యపాలైన నిరుపేదలకు సీఎం సహాయ నిధి ద్వారా కొంతైనా ఆర్థిక వెసులుబాటు కలిగించాలని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాడు లక్షలాది రూపాయల చెక్కులను విడుదల చేశారు. గత ప్రభుత్వం విడుదల చేసిన సీఎం సహాయ నిధి చెక్కులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందించడం లేదు. సీఎం సహాయ నిధి చెక్కులు విడుదల చేయాల్సిందేనని శాసన మండలి సభ్యుడిగా పోరాడితేనే చెక్కులను విడుదల చేశారు. అనారోగ్యాలపాలై ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు కొంతైనా సహాయంగా మారుతుందని సీఎం సహాయ నిధికి అర్జీ చేసుకున్న నిరుపేదలకు రేవంత్‌రెడ్డి సర్కారు మొండి చెయి చూపిస్తుందన్నారు. కేవలం 60వేలకు మించి సీఎం సహాయ నిధి చెక్కులను ఈ ప్రభుత్వం మంజూరు చేయడం లేదన్నారు. గతంలో పెద్ద మనసుతో కేసీఆర్ సీఎంఆర్ఎఫ్, ఎల్‌ఓసి చెక్కుల ద్వారా తెలంగాణాలోని వేలాది నిరుపేదలకు అండగా నిలిచారన్నారు గత ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలకు 5లక్షల రూపాయల చెక్కును కూడా అందించామని, నేడు 3లక్షల పైచిలుకు వైద్య ఖర్చులైన 60వేల రూపాయల లోపే సీఎం సహాయ నిధి చెక్కులు వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫోటోతో విడుదల చేసిన చెక్కులను రేవంత్‌రెడ్డి ఫోటోతో విడుదల చేయాలని వందలాది చెక్కులను నేటికి పెండింగ్‌లో పెట్టారని, ఎన్నికల కారణంగా ఆలస్యమైన చెక్కులను సైతం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా వివిధ కారణాల వల్ల అనారోగ్యాలపాలై వైద్యసేవలు పొందిన నిరుపేదలకు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వేదికగా సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసేందుకు తన కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్రచైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, రూరల్ బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, తిరుమలపాలెం మండలం అధ్యక్షుడు బీరన్న, పొట్ల శ్రీను, ముత్యాల వెంకట అప్పారావు, తెలంగాణ ఉద్యోగుల పగడాల నరేందర్, కోడిరెక్కల ఉమాశంకర్, లింగన్నబోయిన సతీష్, నాయకులు ధనుంజయ్, విజయ్,సద్దాం షేక్, ఫిరోజ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## 26న చలో అసెంబ్లీ
## కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

*సత్తుపల్లి, జూలై 22, (ప్రభాతవార్త):*

భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న వివిధ రంగాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో టాప్ వర్కర్స్ యూనియన్ సమావేశం కంచి శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణలు పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దేశ వ్యాప్తంగా 1996 భవన నిర్మాణ కార్మికుల కోసం చట్టం తీసుకురావడం జరిగిందని, భవన నిర్మాణ కార్మికులు బయోమెట్రిక్ తంబ్ సిస్టం వలన నిజమైన భవన నిర్మణ కార్మికులు, తాపీ మేస్త్రులు, కూలీలు నష్ట పోతున్నారన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన సిస్టం వల్ల సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కాకపోవడం వల్ల అనేక సార్లు మీసేవల చుట్టూ తిరగడమవుతుందని, తక్షణమే ప్రభుత్వం సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసి కార్మికులకు సులభతరమైన ఆ న్‌లైన్ పద్ధతిని అనుసరించాలని కోరారు. ప్రతి సంవత్సరం మేడే సందర్భంగా కార్మికుల యొక్క క్లెయిమ్స్‌ని పెంచుకువచ్చారన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద భీమా రూ. 10 లక్షలు పెంచాలని, కార్మికుడి కూతురు వివాహానికి రూ .1 లక్ష ఆర్థిక సాయం అందించాలని, భవన నిర్మాణ రంగంలో పని చేస్తూ 60 సంవత్సరాలు నిండిన కార్మికుడికి ప్రతి నెల రూ. 5 వేలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పర్మినెంట్ డిజబిలిటి రూ. 5 లక్షలు ఇవ్వాలని,అలాగే భవన నిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈనెల 26న భవన నిర్మాణ కార్మికుల సమస్యలపరిష్కారం కోసం తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని .జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, హౌస్ పేయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్. సత్తార్, పి. రవి, షేక్. రహింతుల్లా, వి. శ్రీనివాసరావు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

. ............

## నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో యువకుడు మృతి

*కారేపల్లి, జూలై 22, (ప్రభాతవార్త):*



గుండెపోటుతో యువకుడు మృతి చెందిన ఘటన కారేపల్లి మండలంలో చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.... కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాకు చెందిన మాలోత్ వీరన్న (30) సోమవారం ఉదయం 5గంటల సమయంలో బాత్రూంకు వెళ్ళి వచ్చి తనకు ఛాతిలో భరించలేని నొప్పి వస్తోందని, తట్టుకోలేక పోతున్నానంటూ కుటుంబ సభ్యులకు తెలుపుతూనే అక్కడికక్కడే కుప్పకూలాడు. వీరన్న గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరన్నకు భార్య మౌనిక, పిల్లలు బాబుదీక్షిత్, పాప శ్రీతన్విక ఉన్నారు. కాగా వీరన్న మృతితో భాగ్యనగర్‌తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సైబర్ నేరాలపై అవగాహన



*కల్లూరు, జూలై 22, (ప్రభాతవార్త):*

కల్లూరు పట్టణంలోని చంద్రువట్ల రహదారిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎస్సై షాకీర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహనలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎక్కువ ఋణం, తక్కువ వడ్డీ అందిస్తామని ఈ లింక్‌ను ఆన్ చేయాలని, ఎక్కువ మొత్తం తక్కువ వడ్డీ కొత్త యాప్ డౌన్‌లోడ్ చేస్తే ఎక్కువ మొత్తాన్ని అందిస్తామంటూ ఆన్‌లైన్‌లో ఫోన్‌లో వస్తాయని వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కనుక ఈ సమయంలో గ్రామీణ ప్రాంతాలలో బంధువులతో ప్రతి ఒక్కరికి ఈ విషయాలను అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్రాచారి, వెంకటేశ్వరరావు, విజయకుమార్, జగదీష్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్‌రావు, నరసింహారావు, మట్టా రామకృష్ణ, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.


## మంత్రి పొంగులేటిని కలిసిన నాయకులు, అధికారులు



*కల్లూరు, జూలై 22, (ప్రభాతవార్త):*

కల్లూరు మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో సోమవారం ఉదయం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్వగృహంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు కలిసి మంత్రిని కలిసి పలు సమస్యలను విన్నవించారు. చెన్నూరు గ్రామంలో విద్యుత్, ధరణి, వైద్యం తదితర సమస్యలపై మంత్రికి వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ రాజేంద్ర, ఏసిపి రఘు, తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ చంద్రశేఖర్, విద్యుత్ డిఈ రాములు, ఏడి యాదగిరి, స్థానిక నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మువ్వా విజయ్‌బాబును సన్మానించిన వీరబాబు



*కొత్తగూడెం అర్బన్, జూలై 22 - (ప్రభాతవార్త):*

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పోరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మువ్వా విజయ్‌బాబును జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొప్పారపు వీరబాబు ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాన్ని అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మువ్వా విజయ్‌బాబు డీసీసీబీ చైర్మన్‌గా ప్రత్యేక ముద్ర వేసుకొని ఎన్నో ఆటుపోట్లను చూసి కూడా నిలబడిన వ్యక్తి అని అన్నారు.తనకు ఈ పదవిని ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాయుడు, నాగార్జున, మటపర్తి రమేష్‌బాబు పాల్గొన్నారు.

## భారీవర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మీ, కమిషనర్ శేషాంజన్ స్వామి**

*కొత్తగూడెం టౌన్, జూలై 22 - (ప్రభాతవార్త):*

కొత్తగూడెం మున్సిపల్ సిబ్బంది ఏ సమయంలో అయినా ఎలాంటి ప్రమాదం తలెత్తినా క్షణాల్లో అక్కడకు చేరుకునే విధంగా మున్సిపల్ సిబ్బంది, యంత్రాంగం సిద్ధం ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కమిషనర్ శేషాంజన్ స్వామిలు అన్నారు. వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా చేసి ప్రజలు అనారోగ్యం బారినపడకుండా చూడాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిదిలావస్థకు చేరిన భవనాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల ఇండ్లు కూలిపోయి ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉన్నందున అందులో భాగంగానే పాతకొత్తగూడెం ఏరియాలో శిదిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే దాదాపు 40 కుటుంబాల వారిని తెలంగాణ స్కూల్‌లో పునావాసం కల్పించామన్నారు. కలెక్టర్, ఎమ్మెల్యేల ఆదేశానుసారం పునరావాసం కల్పించి వారికి పూర్తి సదుపాయాలు అందజేస్తున్నామన్నారు. పునావాస కేంద్రంలో వచ్చిన 120 మందికి భోజన సదుపాయాలు పరిశీలించి స్వయంగా వారికి ఆమె భోజనం వడ్డించారు. వారితో మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా వర్షాకాలంలో ఇదే పరిస్థితి నెలకొంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పరమేష్ యాదవ్, తంగెళ్ల లక్ష్మణ్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ చౌహాన్, వీరభద్రాచారీ, శానిటరీ జవాన్ రవి, పారిశుధ్య కార్మికులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దాశరధి కవితకు కొత్తపల్లికి పురస్కారం



*కామేపల్లి, జూలై 22 (ప్రభాతవార్త):*

మహబూబాబాద్‌లో సోమవారం మహకవి దాశరధి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాల సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. డోర్నకల్ శాసన సభ్యులు రామచంద్ర నాయక్, సభాధ్యక్షులు తక్కెళ్ళపల్లి రవీందర్, ప్రముఖ తెలంగాణ వాగ్గేయకారులు దేశపతి శ్రీనివాస్, తెలంగాణ సాహితీ సమితి తొలి అధ్యక్షులు నందిని సిద్దారెడ్డి, జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు మిరాజ్, మహబూబాబాద్ మున్సిఫల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న పాల్గొన్నారు..అనంతరం 60మంది కవులతో నిర్వహించిన కవి సమ్మేళనంలో కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి కృష్ణారావు బహుముఖ కవితా యోధుడు దాశరధి అన్న కవితకు పురస్కారం అందుకున్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



*సత్తుపల్లి,జూలై 22, (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు నరుకుళ్ల అప్పారావు ఆధ్వర్యంలో సోమవారం సీఎం సహాయ నిధి చెక్కులను నేరుగా లబ్దిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి సుమారు రూ. 1 లక్షా 50 వేల విలువగల చెక్కులను అందజేయడం జరిగింది. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులు కడారి శ్రీవాని, నక్కా సుధాకర్, పాలకుర్తి రజని, చాగంటి లక్ష్మి, గాండ్ల అశోక్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం సహనిధి చెక్కులు అందుకున్న లబ్దిదారులు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరుకుళ్ల రవి, మారోజు శ్రీను, మారోజు నాగేశ్వరరావు, నక్కా దాసు, పాలకుర్తి ప్రభాకర్, తాళ్ల రమేష్, నేరేటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# గోదావరికి ఇరువైపులా శాశ్వత ప్రతిపదికన వరద ముంపు నివారణ చర్యలు చేపట్టండి

**-జిల్లా మంత్రులకు డా.బూసిరెడ్డి విజ్ఞప్తి**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

గోదావరికి ఇరువైపులా శాశ్వత ప్రతిపదికన వరద ముంపు నివారణ చర్యలు చేపట్టాలని ఉమ్మడి జిల్లాలోని మంత్రులను భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షుడు డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి సోమవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ... ప్రతి సంవత్సరం వర్షాకాలంలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరితో పాటు వాగులు, వంకలు పొంగి పొర్లడం, భద్రాచలం పట్టణంతో పాటు గోదావరి నదికి ఇరువైపులా పంట పొలాలు ముంపుకు గురవడం, ప్రజలు ఇబ్బందులు పడడం, జాగ్రత్తలు పాటించండి అంటూ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేయడం పరిపాటేనని అన్నారు. ముఖ్యమంత్రుల ఆదేశాల మేరకు ముంపుకు గురైన నిర్వాసితులను అధికారులు వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయడం అభినందనీయమేనని, గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన



వాగ్దానాలు వరదలలోనే కొట్టుకుపోయాయయని కలత చెందారు. రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా భద్రాద్రి ప్రాంతానికి శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వరద ముంపుకు గోదావరి నది పరివాహక ప్రాంతాలు గురికాకుండా భద్రాచలం పట్టణం వైపుతో పాటుగా, గోదావరి నది అవతల వైపుగా ఉన్న బూర్గంపహాడ్, రెడ్డిపాలెం, సారపాకమోతె, ఇరవెండి వైపు కూడా కరకట్ట నిర్మాణం చేపట్టాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు ముంపుకు గురవుతున్న బూర్గంపహాడ్ మండల ప్రాంతానికి ఓఆర్ఆర్ ప్యాకేజీ వర్తింపజేసేందుకు కృషి చేసి తద్వారా భద్రాద్రి ప్రాంతాన్ని ప్రజానీకాన్ని కాపాడాలని ప్రస్తుత ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం జిల్లా మంత్రులకు విజ్ఞప్తి చేశారు.

## హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

**-భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో బదిలీలను నిలుపుదల చేయాలి**

**-దుమ్ముగూడెం పీహెచ్‌సీలో అదనపు వైద్యుడిని నియమించాలి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీను ప్రకటించి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో బదిలీలు జరగకుండా నిలుపుదల చేయాలని సీపీయం పార్టీ దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక గ్రామాల్లోను జ్వరాల భారిన పడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఏజెన్సీలోని హెల్త్ఎమర్జెన్సీను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాకాలంలో అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లోని దోమల మందును పిచికారి చేయించాలని,భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరుగుతున్న డాక్టర్ల బదిలీలను నిలుపుదల చేసి రోగులకు వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే దుమ్ముగూడెం మండలంలోని 24 గంటల ఆసుపత్రి అయినా దుమ్ముగూడెం పీహెచ్‌సీలో మరో వైద్యుడిని నియమించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని ఒక్కరే వైద్యుడు ఉండడం వల్ల ప్రజలకు సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని గ్రామాల్లో వైద్యశిబిరాలను నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోదావరి వరదలు, వర్షాలు వల్ల ముందస్తు చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, కేంద్రాలకు వచ్చే ముంపు ప్రజలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, కొమరం చంటి, సరియం నాగేశ్వరరావు, మడకం మహేంద్రనాథ్, సుబ్బారావు, సోంది సత్తిబాబు, రామమ్మ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దాశరథి జయంతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ప్రముఖ సాహితి యోధుడు దాశరథి కృష్ణమా చార్య జయంతి వేడు కల ను దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీ నగరం గ్రామంలో ప్రముఖ కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాశరథ కృష్ణమాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిలకా నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ ... ప్రముఖ సాహితి యోధుడు, పద్య రచన కావ్య పితామహుడు, మా తెలంగాణ కోటి రతనాల వీణ అనే నినాదంతో నిజాం కాలం నాటి నిరంకుశ పాలనపై తన కవితలతో అగ్నిధారలను కురిపించి విప్లవాన్ని కదిలించిన మహా అభ్యుదయ కవి దాశరథి అని, పద్య రచన ప్రావిణ్యానికి తెలుగు సంస్కృతి సాహిత్య రంగానికి ఎనలేని కృషి చేసిన దాశరథి స్ఫూర్తి తెలంగాణ ఏర్పాటు కోసం ఉద్యమం వైపు తీసుకువచ్చి సంకల్పచైతన్య బలాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు. ఆయన రచించిన మా చల్లని సముద్ర గర్భం దాచిన పదమానాల ఎంతో కావ్యం గురించి ఆయన వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం దాశరథిపేరిట పురస్కారం ఇస్తూ 2024లో మట్టి కవిగా ఖ్యాతి గావించి జూకంటి జగన్నాథంకు పురస్కారం అందించినందుకు ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కొడతలపల్లి శ్రీను, కాకి వెంకట్‌రెడ్డి, పిలకా నాగేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఉన్న మండల ప్రజాపతి కార్యాలయంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలపై, గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలలో తీసుకోవాల్సిన చర్యలపై సోమవారం రెవెన్యూ, మండల ప్రజాపరిషత్, ఇరిగేషన్, వైద్య, తదితర శాఖల సమక్షంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మహ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ .. వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని, రైతులు, రైతు కూలీలు వాగుల వద్దకు వెళ్లవద్దని, గోదావరి గంటగంటలకు పెరుగుతున్నందున వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అవసరం అయితేనే బయటకు రావాలని, విద్యుత్ తీగలు, ఇనుప స్తంభాలను తాకవద్దని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులకు బయటకు రాకూండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో జమలారెడ్డి, సెక్టోరల్ అధికారి మధుకర్, ఎంఈవో సమ్మయ్య, ఎంపీవో సునీల్‌కుమార్, బూర్గంపహాడ్ ఆరైలు ముత్తయ్య, నరసింహారావు, సీడీపీవో ప్రమీల, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గం పహాడ్ మండలంలోని ఎస్సీ కాలనీలలో బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. భారీ వర్షాలు, గోదావరి వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమీపంలోని వాగులు వంకలు, పొంగి ప్రవహిస్తున్నాయని, గోదావరి వరద కూడా రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుంచి బయటకు రావద్దని కోరారు. లోతట్టు ప్రాంత ప్రజలు అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్ళాలని సూచించారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున అధికారులు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులు చికిత్సకు అవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచాలని ఆమె కోరారు. బూర్గంపహాడ్ మండల బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గోనెల నాని, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సాధిక్‌పాషా, పలువురు పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి : బీజేపీ

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భారతీయ జనతా పార్టీ భద్రాచలం ఓబీసీ మోర్చా మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గొల్ల కురుమలకు ఇచ్చిన హామీర, జ్యోతిరావుపూలే బీసీ ప్లాన్ ఏర్పాటు చేసి రూ. 20వేలకోట్లు చొప్పున లక్ష కోట్లు కేటాయిస్తామని, ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, రుణాలు వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ముత్యాల చంద్రశేఖర్‌రావు, సీనియర్ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, పీసీ కేశవ్, ఆవుల సుబ్బారావు, నిడదవోలు నాగబాబు, ఓబీసీ మండల కమిటీ సభ్యులు విశ్వనాథ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి మట్టపల్లి సాగర్‌యాదవ్ రాజీనామా

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 22 :*



బీఆర్ఎస్ పార్టీకి పినపాక నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు మట్టపల్లి సాగర్‌యాదవ్ రాజీనామా చేసినట్లు తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాల వల్ల పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

## కస్తూర్బాలో దాశరథి జయంతి వేడుకలు

*చెన్నారావుపేట, జూలై 22, ప్రభాతవార్త*



స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం దాశరథి కృష్ణమాచార్యులు 99వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముందుగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి మెట్టుపల్లి జ్యోతిప్రజ్వలన చేశారు. ఇందులో భాగంగా దాశరథి గురించి సందేశాన్ని ఇచ్చారు. 10వ తరగతి నుండి ఎం.అనూష దాశరథి పై ఉపన్యాసం సింధూజ, కవిత, సౌమ్య పద్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు తేజస్విని, షాహీన, రజిని, రజిత, పల్లవ, రాజ్యలక్ష్మి, దేవిక, ఉమ, సుజాత, రజిత, స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న గృహాలను తొలగించి శాశ్వత గృహాలు మంజూరు చేయాలి

**- పునరావాస కేంద్రాన్ని సందర్శించిన చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ**

*కొత్తగూడెం అర్బన్, (ప్రభాతవార్త):* పాత కొత్తగూడెంలోని ఎస్సీ కాలనీలో గత 3 దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రభుత్వ గృహాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటిని తొలగించి శాశ్వత గృహాలు మంజూరు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. సోమవారం స్థానిక పాతకొత్తగూడెం 3వ వార్డు ఎసీనస కాలనీ శిథిలావస్థలో ఉన్న గృహాల నిర్వాసితులను కలెక్టర్ ఆదేశాల మేరకు పునరావాస కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా ఆమె పునరావాస కేంద్రాన్ని సందర్శించి వారితో మాట్లాడారు. ప్రతీ వర్షాకాలంలో వీరిని పునరావాస కేంద్రంలో ఉంచి భోజన సదుపాయాలు కల్పిస్తున్నామని, మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతీ వర్షాకాలంలో 42 కుటుంబాలు, సుమారు 120 మంది గృహాల నిర్వాసితులను పునరావాస కేంద్రంలో తరలించి టిఫిన్, టీ తో పాటు భోజన సదుపాయాలు అందిస్తున్నామన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్ల స్థానంలో శాశ్వత గృహాలు మంజూరు చేయాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సీఎం దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. కౌన్సిలర్ పరమేష్ యాదవ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ చౌహాన్, వీరభద్ర చారీ, జవాన్ రవి, పారిశుధ్య కార్మికులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగించాలి



*జూలూరుపాడు, జూలై 22 - (ప్రభాతవార్త):* రాయల చంద్రశేఖర్ 50 ఏళ్ల విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎనలేని త్యాగం చేశారని, ఆయన నమ్మిన సిద్ధాంతం సోషలిజం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, ఎక్స్ అఫిషియో మెంబర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అమరుడు, రాయల చంద్రశేఖర్ బాల్యం నుంచే ఆయన పెదనాన్న రాయల వెంకటనారాయణ, సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ బాటలో నడిచాడని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, గుగులోత్ రాంచందర్, జవహర్‌లాల్, తాటి నరసింహారావు, లింగాల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## మాన్యువల్ పహానీలతో రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలి



*జూలూరుపాడు, జూలై 22 - (ప్రభాతవార్త):* మాన్యువల్ పహానీలతో సహకార సంఘంలో రుణాలు పొందిన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని సహకార సంఘం సమావేశంలో తీర్మానించారు. సోమవారం సహకార సంఘం అధ్యక్షుడు చీమలపాటి బిక్షం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రుణమాఫీ పొందిన రైతుల జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సహకార సంఘంలో 3964 మంది రైతులు రూ.2 లక్షల రుణమాఫీకి అర్హులని, అందుకు గాను రూ.19 కోట్ల 46 లక్షల 44 వేలు రావాల్సి ఉండన్నారు. 3570 మంది లక్షల రూపాయల వరకు రుణమాఫీ పొందేందుకు అర్హులని, వారికి రూ.14 కోట్ల 36 లక్షల 40 వులు రావాల్సి ఉందన్నారు. పాస్‌బుక్‌లు ఉన్న వారితో పాటు మాన్యువల్ పహానీలతో రుణాలు పొందిన రైతులకు కూడా రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. పహణీలు ఉన్న రైతులకు కొతనత రుణాలు ఇవ్వకపోయినా రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. ఈసమావేశంలో డైరెక్టర్లు ఎల్లంకి సత్యనారాయణ, పాపిన్ని వెంకయ్య, తిరువెంగళరాజు, చాపలమడుగు రామ్మూర్తి, రజిని, జవహర్, హేమ్లా, ఏ.రజిని, రామారావు, నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.


## విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



*రుద్రంపూర్, జూలై 22 - (ప్రభాతవార్త):* పాఠశాల స్థాయిలోనే విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని టూటౌన్ ఎస్సై సెల్వరాజు, ఏఎస్సై ఎస్తేరురాణిలు అన్నారు. స్థానిక ధన్‌బాద్‌లోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఇన్వెస్టిట్యూర్ సెర్మనీలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను స్కూల్ పుపిల్ లీడర్లు (బాలురు, బాలికలు), క్లబ్ జనరల్ సెక్రటరీలు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీలు, 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఫోర్ గ్రూప్ కెప్టెన్‌లు (గ్రీన్, రెడ్, బ్లూ, యెల్లో) వారు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జార్జిరెడ్డి, బ్రదర్ అభిలాష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పట్టణంలో భారీ వర్షం

*కొత్తగూడెం, జూలై 22 - (ప్రభాతవార్త):*



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో సోమవారం భారీ వర్షం



కురిసింది. తుఫాన్ ప్రభావంతో గత వారం రోజులుగా చెదురుమొదురు వర్షాలతో పాటు భారీ వర్షాలు కురిశాయి. సోమవారం ఉదయం వర్షం కురిసి వెలసిపోయింది. ఆ తర్వాత మధ్యాహ్నం వరకు తెరపిచ్చింది. సాయంత్రం 3 గంటల సమయంలో ఒక్కసారిగా భారీ వర్షం కురియడంతో ప్రజలు, పాదచారులు పరుగులు తీశారు. ఫుట్‌పాత్ వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు.

## రైతుబీమా పథకానికి ధరఖాస్తులు చేసుకోవాలి: ఏవో

*జూలూరుపాడు, జూలై 22 - (ప్రభాతవార్త):* రైతుబీమా పథకానికి అర్హత ఉన్న రైతులు (18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వరకు)ఈ నెల 30వ తేదీలోపు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి రఘుదీపిక తెలిపారు. ఇది వరకు బీమా చేయించుకొని నామినీ చనిపోయినా, భార్యాభర్తల పేర్లు కాకుండా ఇతర సంబంధీకుల పేర్లు ఇచ్చినా మార్పులు చేసుకోవచ్చని, కొత్తగా వచ్చిన పాస్ పుస్తకాలు ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలు, అనగా 28.6.2024 వరకు వచ్చిన పట్టాలు ఉన్న రైతులు మీ క్లస్టర్ ఏఈవోని సంప్రదించి బీమాకి ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఏఈవో జూలూరుపాడు గౌస్ - 7780128743 / 9618842131, ఏఈవో పాపకొల్లు క్లస్టర్ సరిత - 9192021147, ఏఈవో మాచినేనిపేట క్లస్టర్ గోపికృష్ణ - 9573955521, ఏఈవో కాకర్ల క్లస్టర్ లావణ్య - 9381461608 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ప్రజావాణి అర్జీలకు పరిష్కారించాలి: అదనపు కలెక్టర్లు



*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై22 - (ప్రభాతవార్త):* ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని జిల్లా అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో పలు ప్రజా సమస్యలు, విజ్ఞప్తులపై వచ్చిన అర్జీలను స్వీకరించి, వాటిని పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారుల పరిశీలనకు వాటిని ఎండార్స్ చేశారు.

- ప్రజావాణి అర్జీల్లో కొన్ని:
- పాల్వంచ మండలం నాగారం గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమకు పోడుపట్టాలను జారీ చేయాలని కోరుతు దరఖాస్తును సమర్పించారు.
- ఆశ్రమ పాఠశాలలో దినసరి కూలీలుగా పనిచేస్తు మృతిచెందిన కుటుంబాల్లోని వారికి ఉద్యోగాన్ని కల్పించాలని అసోసియేషన్ ఆధ్వర్యంలో దరఖాస్తును సమర్పించారు.
- లక్ష్మీదేవిపల్లి మండలం బంగారు చెలకకు చెందిన కృష్ణ తన తల్లి నిర్మల అంగన్‌వాడి సెంటర్‌లో ఆయాగా పనిచేస్తున్న మరణించారని, తన భార్యకు ఆ పనిని ఇప్పించాలని దరఖాస్తును అందించారు.
- భద్రాచలానికి చెందిన రహమాన్ తన ఇంటిముందు పెట్టిన బడ్డీకొట్టును తొలగించాలని దరఖాస్తు ఇచ్చారు.

## ముంపుప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి: కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై22 - (ప్రభాతవార్త):* భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి క్రమంగా పెరుగుతుందని ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. భద్రాచలం వద్ద సోమవారం మధ్యాహ్నం 2.04 గంటలకు నీటి ప్రవాహం 48అడుగుల స్థాయికి చేరుకోవడంతో రెండో ప్రమాద హెచ్చరికను ప్రకటించారు. దిగువకు 11.44లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతుందని తెలిపారు. ప్రజలు జిల్లా యంత్రాంగం సలహాలు, సూచనలను పాటించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర సేవలకు కంట్రోల్‌రూం నంబర్లలో సంప్రదించాలన్నారు.

### గొత్తికోయ గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో, తహసీల్దార్

*పాల్వంచ రూరల్, జూలై 22 - (ప్రభాతవార్త):* కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 22వ తేదీ మధ్య ప్రసవానికి ఉన్న గర్భిణీలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించే కార్యక్రమాన్ని దంతెలబోర ఎస్సీ కాలనీ పంచాయతీ , సీతారాంపురం గొత్తికోయ గ్రామాన్ని ఎంపీడీవో విజయభాస్కర్‌రెడినడ, తహసీల్దార్ వివేక్, డాక్టర్ జి.రాజులు సందర్శించారు. ఐదు కిలోమీటర్లు వాగులు దాటి నడిచి వెళ్లి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. గర్భిణీలు డాక్టర్లకు అందుబాటులో ఉండాలని, వర్షాకాలం దృష్ట్యా హఠాత్తుగా వాగులు వచ్చినప్పుడు ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అక్కడ ఉన్న ముగ్గురు గర్భిణీలను పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి రావడానికి ఒప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణయ్య, ఏఎన్ఎంలు విజయలక్ష్మీ, జ్యోతి పాల్గొన్నారు.

# వరదొస్తే... మునుగుతున్న కాలనీ...

## - ప్రతీ ఏడాది ఇదే సమస్య అంటున్న స్థానికులు
## - ఇళ్లమధ్యలో రోజుల తరబడి నిలుస్తున్న వరదనీరు
## - దుర్గంధం వెదజల్లుతున్న వెంగళరావు కాలనీ





*పాల్వంచ, జూలై 22 - ప్రభాతవార్త:*
పేరుకే మున్సిపాలిటీ... కానీ మారుమూల గ్రామాల కన్నా తమ పరిస్థితి అద్వాన్నంగా తయారైందని ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షం వస్తే చాలు ఆ తర్వాత వచ్చే వరద నీటితో ఆ కాలనీ మునుగుతుందనే చెప్పక తప్పదు. ఎగువ ప్రాంతంలో నుంచి వచ్చే వరద నీటితో కాలనీ అంతా బురదమయంగా మారుతోంది. మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు వెంగళరావు కాలనీ వాసుల దుస్తితి ఇది... దుర్గందం వెదజల్లడంతో పాటు కలుషితమైన నీరు చేరి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నా కానీ ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫారెస్టు ఆడితి దగ్గర నుంచి దాని వెనకాల ఉన్న కుంట రాహుల్‌గాంధీ నగర్ నగర్ ప్రాంతాల నుంచి వరద నీరు ఉధృతంగా వెంగళరావు కాలనీకి చేరుతోంది. కాలనీకి ఎంట్రన్స్‌లో ఉన్న కాలువ విశాలంగా లేనటువంటి కారణంగా 727 సర్వే నంబర్ నుంచ వరద ప్రభావం వస్తుందని కాలనీ వాసులు చెప్తున్నారు. దీంతో కాలనీ మొత్తం నీట మునిగి పోతూ ప్రశాంత్ కాలనీ, వెంగళరావు కాలనీ మధ్యలో ఉన్న బ్రిడ్జి, ప్రభుత్వ పాఠశాలకు ఆనుకొని ఉన్న వాగు నుంచి నీరు ప్రవాహంగా మారడం వల్ల బ్రిడ్జి కింద ఉన్న మట్టి కొట్టుకుపోయిందని, బ్రిడ్జి ఎప్పుడు కూలిపోతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు.





## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

# కిన్నెరసాని రెండు గేట్లు ఎత్తివేత



*పాల్వంచ, జూలై 22 - ప్రభాతవార్త:*
గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కిన్నెరసాని ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరదనీరు వచ్చి చేరడంతో డ్యాంలోకి 14 వేల క్యూసెక్కుల నీరు చేరుతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో సోమవారం డ్యాంకు చెందిన 2 గేట్లను ఎత్తి 6 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. కిన్నెరసాని పూర్తిస్థాయి నీటి మట్టం 407 అడుగులు కాగా ప్రస్తుతం 402.8 అడుగులకు చేరుకుంది.

# అడంగల్ పహణీపై తీసుకున్న అన్ని రుణాలను మాఫీ చేయాలని వినతి



*పాల్వంచ టౌన్, జూలై 22 - ప్రభాతవార్త:*
మండలంలోని పాండురంగాపురం గ్రామానికి చెందిన మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు దాసరి రమేష్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌డేలో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. గతంలో అడంగల్ పహణీతో తమకు అన్ని ప్రభుత్వ పథకాలు వచ్చేవని, ధరణి చట్టం వచ్చిన తర్వాత అడంగల్ పహణీ రద్దు చేశారని, దానివల్ల మేము అన్ని పథకాలు కోల్పోయామన్నారు. గతంలో రుహనాఫీ, పంట రుణాలు మొత్తం ఒకేసారి అప్పటి దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి చేశారని, అయితే ఇప్పుడు తమకు నష్టం జరుగుతోందని, ఈ నష్టానికి కారణం ధరణి చట్టమన్నారు. దీనివల్ల పామాయిల్ రైతులకు డ్రిప్ రావడం లేదని, రైతుబీమా కూడా అందడం లేదని, ప్రభుత్వ పథకాలు ఏవీ కూడా తమకు వర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమపై దయ ఉంచి అడంగల్ పహణీపై తీసుకున్న అన్ని రుణాలను మాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, తండా వెంకటేష్, మార్గం రమేష్‌లు పాల్గొన్నారు.

# అతిభారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



*పాల్వంచ టౌన్, జూలై 22 - ప్రభాతవార్త:*
రాష్ట్రంలో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మరో మూడు, నాలుగు రోజులు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికల నేపద్యంలో బలహీనంగా ఉన్న చెరువులు, వాగులు, వంతెనలు, కుంటలు తెగే ప్రమాదం ఉందని, ఆ ప్రాంతాలకు వెళ్లి పరిస్థితుల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో పట్టణాల్లో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలన్నారు.



వర్షాలతో రహదారుల గుంటల్లో నీరు నిండి వాహనదారులకు కనిపించకపోవడంతో ప్రమాదాలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున అధికారులు పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య అధికారులు చికిత్సకు అవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచాలని కొత్వాల కోరారు.

# యాష్‌పాండ్ నిర్మాణ పనులు తక్షణమే నిలిపివేయాలి

*పాల్వంచ టౌన్, జూలై 22 - ప్రభాతవార్త:*



గిరిజన ప్రాణాలకు ముప్పుగా మారిన యాష్‌పాండ్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ కుశా నాయక్ డిమాండ్ చేశారు. కేటీపీఎస్ యాష్ పాండ్ ఎత్తు పెంచుకుంటూ పోతే దిగువన ఉన్న ఏజెన్సీ గిరిజనులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాల్వంచలో ఆయన ఈడియాతో మాట్లాడుతూ... యాష్‌పాండ్ ఎత్తును పెంచుకుంటూ పోతే దురదృష్టవశాత్తు తెగిపోతే దిగువన ఉన్న గిరిజన గ్రామాల ర్రపజల ప్రాణాలకు రక్షణ కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే యాష్‌పాండ్ చుట్టుపక్కల ఉన్న పునుకుల, పుల్లాయిగూడెం, కొత్త సూరారం, పాత సూరారం, కోడిపుంజుల వాగు, పాండురంగాపురం తదితర గ్రామాల్లో ప్రజల్లో ఈ ఆందోళన నెలకొందని అన్నారు. కేటీపీఎస్ విస్తరణకు తాము వ్యతిరేకం కాదని, కాకపోత యాష్‌పాండ్ ఎత్తును తరచూ పెంచుకుంటూ పోవడం ప్రమాదకరమని అభిప్రాయపడానడరు. జెన్కో అధికారులు యాష్‌పాండ్ ఎత్తు పెంచడం కంటే ప్రత్యామ్నాయంగా కొతనత యాష్‌పాండ్ నిర్మించుకోవాలని సూచించారు.

# కార్మిక వర్గానికి దిక్సూచి ఏఐటీయూసీ



*కొత్తగూడెం టౌన్, జూలై 22 - ప్రభాతవార్త:*
సింగరేణి కార్మిక వర్గానికి దిక్సూచి ఏఐటీయూసీ అని, కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, సింగరేణిలో రాజకీయ జోక్యం వద్దని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ కేంద్ర కమిటీ నేతలు వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్‌కుమార్‌లు అన్నారు. సోమవారం స్థానిక శేషగిరి భవన్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖుల సమావేశంలో వారు మాట్లాడారు. బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. బొగ్గుగనుల వేలం పాటను వ్యతిరేకిస్తూ నాటి నైజాం సర్కార్‌లో తీసుకొచ్చిన చట్టాన్ని అమలు చేస్తూ గోదావరి పరివాహక ప్రాంతంలోని బొగ్గును సింగరేణి సంస్థకే అప్పగించాలని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు నెలలు కావస్తున్నా యాజమాననయం ఇప్పటి వరకు గుర్తింపు నియామక పత్రం ఇవ్వకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో వీరస్వామి, రమణమూర్తి, జక్కుల గట్టయ్య, రాములు, కిష్టఫర్‌లు పాల్గొన్నారు.

# నూతన ఎస్సీ,ఎస్టీ వడ్డెర, జనరల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఏర్పాటు



*పాల్వంచ టౌన్, జూలై 22 - ప్రభాతవార్త:*
నూతన జెన్కో, కేటీపీఎస్ పాల్వంచ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేఉయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఎస్సీ,ఎస్టీ, వడ్డెర, జనరల్ కాంట్రాక్టర్స్ అసోసయేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధర్మసోత్ చందర్, సెక్రటరీగా వల్లమల్ల బాబురావు, ట్రెజరర్‌గా భట్టు కృష్ణ, వైస్ ప్రెసిడెంట్‌గా భట్టు వీరన్న, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొరడాల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా భట్టు శంకర్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా అజ్మీరా యోగి నాయక్‌లను నియమించారు. వీరితో పాటు చీఫ్ అడ్వైజర్‌గా వరికుట్టి సుబ్బారావు, కుడిమి కొండ హరినారాయణలను కూడా నియమించారు.

# కేటీపీఎస్ ఏడోదశ నిర్మాణ రంగ కార్మికులకు న్యాయం చేయండి



*పాల్వంచ, జూలై 22 - ప్రభాతవార్త:*
పాల్వంచ కేటీపీఎస్ ఏడవ దశ నిర్మాణ రంగంలో పనిచేసిన నిర్మాణ రంగ కార్మికులకు ఉదోనయగ అవకాశాలు కల్పించి వారికి న్యాయం చేయాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు బరగడి దేవదానం డిమాండ్ చేశారు. సోమవారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభ్వుంలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో అయినా వీరికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం ఈ అంశంపై ప్రస్తుత సీఎం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు. నిర్మాణ రంగ కార్మికులకు తగిన న్యాయం జరగకపోతే వారితో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గోపగాని శంకర్‌రావు, నిర్మాణ రంగ కార్మికులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు జడ్పీ ఛైర్మన్ లింగాల పరామర్శ

*బోనకల్, జులై 22, ప్రభాతవార్త*



మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజు సోమవారం పరామర్శించారు. ముందుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పంచాయతీ ఉప సర్పంచ్ బోయినపల్లి కొండలు పెద్దకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అదేవిధంగా అదే గ్రామంలో ఇటీవల మరణించిన చిన్నారి బోయినపల్లి రిషిత చిత్రపటానికి నివాళ్లర్పించి వారి కుటుంబ సభ్యులు బోయినపల్లి అచ్యుతరావు, నర్సింహారావును పరామర్శించారు. అనంతరం ఆర్ఎంపి వైద్యులు జెడి తల్లి జొన్నలగడ్డ కోటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బానోతుకొండ, రావినూతల గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, బిఆర్ఎస్ మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్కె.సైదా, ఎస్టీ సెల్, మండల కన్వీనర్ మూడవ సైదా, వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకులానికి సొంత భవనాన్ని నిర్మించాలి



*మధిరరూరల్, జూలై 22, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ముదిగొండ గురుకుల బాలుర పాఠశాలకు సంబంధించి నూతన భవనాన్ని నిర్మించాలని కోరుతూ సోమవారం ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆపాఠశాల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి రత్నాకర్ మాట్లాడుతూ హాస్టల్లో బెడ్స్, డైనింగ్ హాల్లో బల్లలు ఏర్పాటుచేయాలని, విద్యార్థులకు భోజన సదుపాయం అందించాలని, సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని, ఆరోతరగతి విద్యార్థులకు ఒక్క ఉపాధ్యాయురాలు మాత్రమే ఉన్నారని వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు కూరపాటి ప్రభాకర్, మండల అధ్యక్షుడు పవన్‌కల్యాణ్, బొబ్బిళ్లఆటి రత్నకుమార్, పల్లెకంటి సుధీర్ పాల్గొన్నారు.

## సిరిపురం పాఠశాలకు బీరువా వితరణ

*మధిరరూరల్, జూలై 22, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని సిరిపురం ఎంపీపీఎస్ పాఠశాలకు సోమవారం ఆగ్రామానికి చెందిన సాధినేని కృష్ణమూర్తి, దేవకీల కుమారుడు, కోడలు రాహుల్, వినీసలు ఐరన్ బీరువా, టేబుల్, ఐరన్ రాక్, విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వై.ప్రభాకర్, ప్రధానోపాధ్యాయుడు షేక్.బాజ్జీ, విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పి.ఇసాక్, కె.శోభారాణి, వి.కొండల్‌రావు, సీహెచ్.రాణి పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రమదానం



*మధిరరూరల్, జూలై 22, ప్రభాతవార్త:*

మధిరలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ పీవో బి.తౌరియా ఆధ్వర్యంలో సోమవారం శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.జయదాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్‌ను కలిసిన నాగిరెడ్డి

*ఎర్రుపాలెం జూలై 22, ప్రభాతవార్త :*



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్ అన్వేస్‌రెడ్డి సుంకరని మర్యాదపూర్వకంగా ఎర్రుపాలెం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తలపరెడ్డి నాగిరెడ్డి సోమవారం కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో నాణ్యమైన నూతన వంగడాలను తీసుకురావటం కొరకు కృషి చేయానలి కోరారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కె జానీ భాష పాల్గొన్నారు.

## రైతు భీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి....

*ఎర్రుపాలెం జూలై 22, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం మండలంలో 2024 జూన్ నెల 28 తేదీ నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన 18సంవత్సరాల నుండి 59సంవత్సరాలలోపు ఉన్న రైతులు రైతు భీమా పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని, 14/8/1965 నుండి 14/8/2006 మధ్య జన్మించిన రైతులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. రైతు భీమా కోసం మీ క్లస్టర్ పరిధిలోని రైతు వేధికలో రైతు భీమాకి ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

**ధరఖాస్తుకు కావాల్సిన పత్రాలు :......**

రైతు భీమా దరఖాస్తు ఫారం, పట్టా పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లతో పట్టాదారు రైతే స్వయంగా వచ్చి రైతు వేధికలో వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈవో)ని సంప్రదించి రైతు బీమా కొరకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు భీమాలో తప్పుల సవరణకు ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం ఉన్నదని తెలిపారు. ఇది వరకే ధరఖాస్తు చేసుకున్న రైతులు తమ వివరాలలో పొరపాట్లు లేదా మార్పులు ఉంటే ఈ నెల 30వ తేదీ లోపు సరిచేసుకోవచ్చునని తెలిపారు. ధరఖాస్తు దారుడు స్వయంగా వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈవో)కి ధరఖాస్తు అందించవల్సిందిగా మండల వ్యవసాయాధికారి కొండూరు విజయభాస్కర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బోరు వేయించిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి



*ఎర్రుపాలెం జూలై 22, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామ దళితవాడ నందు ప్రజుల నీటి సదుపాయం లేక ఎంతో కాలంగా అవస్థలు పడుతున్నారు. తరుచుగా పైపులు పగిలి మిషన్ భగీరథ నీళ్ళు రాకపోవడం వాడుకోవటానికి కానీ త్రాగడానికి గాని నీళ్ళు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ యరమల శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి దళితవాడ ప్రజలు తీసుకొని వెళ్ళారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన శ్రీనివాస్‌రెడ్డి దంపతులు తన కుమారుడు రాజశేఖర్‌రెడ్డి (పెంటు) పేరు మీద బోర్ వేయించి సోమవారం మోటర్ బిగించి ఓపెనింగ్ చేశారు. అనంతరం బోర్ నుండి నీళ్ళు చూసిన కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జంగా శేషురెడ్డి, మారపాక బాబురావు, కోపూరి నరేష్, ఇనుపనూరి నాగేశ్వరరావు, కొండూరి యాకోబు,గాబ్రేలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఉద్యోగులకు రిలీవింగ్ ఆర్డర్స్ అందజేత



*మధిరరూరల్, జూలై 22, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## చిన్నబీరవల్లిలో హెల్త్ క్యాంపు



*బోనకల్, జులై 22, ప్రభాతవార్త*

మండలంలోని చిన్నబీరవల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో సోమవారం హెల్త్‌క్యాంపు నిర్వహించారు. గ్రామంలో జ్వరాలతో ఉన్న వారిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు వివరించారు. అనంతరం లైన్ డిపార్టుమెంట్‌తో కలిసి డివాటరింగ్ చేశారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో బ్లీచింగ్ చల్లించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వారంలో ఒకసారి ఫాగింగ్, శానిటేషన్ పనులు చేయించాల్సిందిగా కోరారు. ప్రజలు కూడా వర్షాలు బాగా పడుతున్న నేపథ్యంలో ఇంటిచుట్టూరా పరిసరాల పరిశుభ్రత పాటించి వారి ఇండ్లలో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తగా ఉంచుకోవాల్సిందిగా సూచించారు. గ్రామంలో వారంలో రెండుసార్లు అనగా మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు జరుగుతాయని, కావున సిబ్బంది అందరూ సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ, ఎంపిడిఓ, మెడికల్ ఆఫీసర్ సిహెచ్ఓ శ్రీనివాసరావు, ఎంపిఓ, ఆర్ఐ, పిహెచ్‌సి సూపర్‌వైజర్ దానయ్య, పంచాయతీ కార్యదర్శి, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్న వేదానంద సరస్వతీ మహారాజ్



*ఎర్రుపాలెం, జూలై 22, ప్రభాతవార్త :*

గంపలగూడెం మండలం తోటమూల గ్రామంలోని హిమాలయ ఆశ్రమం వేదానంద సరస్వతి మహారాజ్ జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో వేదానంద సరస్వతీ మహారాజుకు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్సంగంలో భాగంగా జమలాపురంలో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు ఆశ్రమ భక్తులు పాల్గొన్నారు. గంపలగూడెం గ్రామానికి చెందిన కుండా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. ఈ సమావేశంలో విజయవాడ, కలకత్తా, బెంగుళూరు, ఖమ్మం, హైదరాబాద్ ప్రాంతాల నుండి సత్ సంఘం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు, అన్న ప్రసాదాలు అందించారు.

పనిచేసి బదిలీపై వెళ్తున్న పి.సత్యవాణి, పి.మరియమ్మ, టి.సరస్వతికి సోమవారం వైద్యాధికారి డాక్టర్ హెచ్.వీరబాబు రిలీవింగ్ ఆర్డర్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియరాణి, భాస్కర్‌రావు, రజిత, కిరణ్ పాల్గొన్నారు.

# అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

**-ఎలాంటి పశు, ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి**
**-వాగుల వద్దకు ప్రజలు రాకుండా 24 గంటలు పర్యవేక్షించాలి**
**-సెప్టెంబర్ మొదటి వారి వరకు ఎవ్వరూ సెలవు పెట్టవద్దు**
**-పారిశుద్ధ్య కార్యక్రమాలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి**
**-కావాల్సిన వైద్య పరికరాలు, మందులు అందుబాటులో పెట్టుకోవాలి**
**-మంచినీరు, విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగవద్దు**
**-గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి**
**-వరద బాధితుల నుంచి ఫిర్యాదులు వస్తే అధికారులపై వేటు తప్పదు**
**-రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం వద్ద గోదావరి 55 అడుగులకు వచ్చే అవకాశం ఉన్నందున ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించడానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గోదావరి వరదల సమయంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలపై భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్, ఎస్పీ రోహిత్‌రాజ్, ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రమాదం అనేది చెప్పి రాదని, నిరంతరంగా వర్షాలు కురవడం వల్ల గోదావరికి పైన ఉన్నటువంటి నదుల నుంచి వరద ప్రభావం పెరిగిందని, ప్రవాహానికి తగినట్లుగా ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సన్నద్ధతతో ఉన్నట్లు ఆయన అన్నారు. అధికార యంత్రాంగం 24 గంటలు నిరంతర



సేవలో నిమగ్నమైనట్లు ఆయన వివరించారు. ప్రజల సంరక్షణ బాధ్యత, నిబంధ్ధత ప్రభుత్వంపై ఉందని ఆ ప్రకారమే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని విస్తా కాంప్లెక్స్ వద్ద స్లూయిస్‌ల మరమ్మత్తులు నిర్వహించి మోటార్లు ఏర్పాటు ద్వారా ఎప్పటికప్పుడు మురుగునీరు తొలగిస్తున్నామని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించడానికి మహిళా సమాఖ్య సభ్యుల ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, అలాగే వరద ముంపుకు గురయ్యే గ్రామాలకు వైద్యం సౌకర్యం పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అత్యవసర మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని గ్రామాలలో సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నామని, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూస్తున్నామని ఆయన అన్నారు. వరద ప్రభావిత సమస్యాత్మక ముంపు గ్రామాలు 111 ఉన్నాయని ఆ గ్రామాలను ఏడు సెక్టార్లుగా విభజించి ప్రతి సెక్టార్‌లో మొబైల్ బృందాలు పర్యవేక్షణ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. పునరావాస కేంద్రాలలో ఉండే ప్రజలకు ఆరోగ్యంతో పాటు పౌష్టికరమైన ఆహారం, మంచినీరు, శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పునరావాస కేంద్రానికి ప్రజలను తరలించడానికి ప్రత్యేక రవాణా సౌకర్యాలు కల్పించామని, వరద బాధితుల నుంచి ఏమైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులను సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

సమస్యాత్మక గ్రామాలలో మురుగునీరు నిల్వ ఉన్నచోట క్లోరినేషన్, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, అలాగే దోమల ప్రబలకుండా వైద్యశాఖ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పునరావాస కేంద్రాలలో వైద్య సిబ్బం ది అందుబాటులో ఉండా లని ఏఎన్ఎం, ఆశావ ర్కర్లు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని, గర్భిణీ స్త్రీలను దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య సిబ్బందికి ఆదేశించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థుల చదువు పాడు కాకుండా టీచర్లు ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీఈవోకు ఆదేశించారు.

శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ముంపునకు గురయ్యే గ్రామాలలోని ప్రజలకు పునరావాస కేంద్రాలలో అందించే ఆహారాన్ని తప్పనిసరిగా జిల్లా కలెక్టర్, పీవో, ఎస్పీ ఇతర శాఖల అధికారులు తనిఖీ చేస్తూ ఉండాలని అన్నారు. వరద తాకిడికి రోడ్లపై వరద నీరు ప్రవహిస్తే ప్రజలు దాటకుండా చూడాలని అక్కడ తప్పనిసరిగా పోలీసు 24 గంటలు కాపలా కాయాలని, ప్రజలు ఎవరిని రోడ్డు దాటకుండా చూడాలని అన్నారు. పునరా వాస కేంద్రాలలో క్రిమికీటకాలు, విషపూరితమైన పాములు సంచరిస్తూ ఉంటాయని, ఎవరికి ప్రాణ హాని కలగకుండా చూడాలని, అలాగే గ్రామాల లోని పశువులకు కూడా ప్రాణహాని కలగకుండా చూసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. వరదలు తగ్గుముఖం పట్టి వాతావరణం ప్రశాంతత చేకూరే వరకు అనగా సెప్టెంబర్ మొదటి వారం వరకు అధికారులు కానీ, సిబ్బంది ఎవ్వరూ సెలవులు పెట్టవదని, అందరూ స్థానికంగా ఉండి వారికి అప్పగించిన పనులను బాధ్యతగా చేయాలని అన్నారు. అంతకుముందు కొత్తగా నిర్మించే కరకట్ట ప్రదేశాన్ని అనంతరం గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. గోదావరి వరద ప్రవాహం ఎక్కువగా వస్తున్నందున కూనవరం నుంచి వచ్చే వాహనాలను, ప్రజలను భద్రాచలం రాకుండా చూడాలని ఏఎస్పీకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్‌రావు, ఇరిగేషన్ సీఈ వెంకటేశ్వర్లు, ఈఈ రాంప్రసాద్, సీడబ్ల్యూసీ అధికారులు, వివిధ శాఖల అధికారులు, తహసిల్దార్‌లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం, జులై 22,ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించి ప్రజల్లో నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటి, ఫార్మసీ, వార్డులు పరిశీలించారు. రోగుల సహాయకులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాదుల దృష్ట్యా, అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. రోజుకు సరాసరి పేషంట్ల వివరాలు ఏ బాధలతో ఎక్కువగా వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల అందుబాటును అడిగి ఫార్మసీ వద్ద గుంపులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మందుల స్టాక్ వివరాలు పరిశీలించారు. ఎన్ని రకాల వ్యాక్సిన్‌లు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ యూనిట్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ప్రసవాలు చేస్తున్నది, ఇడిడి రిజిస్టర్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు.



సాధారణ ప్రసవాల గురించి అవగాహన కల్పించాలని, గర్భిణులకు ముందుస్తుగా సాధారణ ప్రసవాలకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన చేయాలని ఆయన అన్నారు. వైద్యాదికారులు రోగులు, రోగుల సహాయకులతో ఆసుపత్రి సేవల గురించి వివరించి, వారికి నమ్మకం కల్గించాలన్నారు. ఆసుపత్రిలో సమస్యలు కావాల్సిన సౌకర్యాలు గురించి నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి



పేదవారు ఎక్కువగా వస్తారని, వైద్యులు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన సేవలు అందించి వారిని ఆదుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎల్.కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.బి.కిరణ్‌కుమార్, ఆర్ఎంఓలు డా.బి.రాంబాబు, డా.రాథోడ్ వినాయక్, డా.అమర్‌సింగ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# వైభవోపేతంగా మహంకాళి అమ్మవారి బోనాల పండుగ

**- మిన్నంటిన సంబురాలు**
**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణ శివారు గ్రామమైన ఎటపాకలోని శ్రీమహంకాళి అమ్మవారి దేవస్థానం వద్ద బోనాల పండుగ వైభవోపేతంగా భక్తిశ్రద్ధలతో నడుమ జరిగింది. దేవరబాలుడు బంటు రాజుయాదవ్ ముందుగా అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి ఉదయం నుంచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవరబాలలు బోనం ఎత్తుకుని నాట్యం మాడారు. డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ ఎటపాక పురవీధులలో తిరిగారు. వీరికి గ్రామస్తులు సాంప్రదాయ పద్ధతి ప్రకారం బిందెలతో నీళ్ళు తీసుకుని వచ్చి ఆరబోసి కొబ్బరికాయ కొట్టి, హారతి పట్టి ఘనంగా సాగనంపారు. డప్పు వాయిద్యాల నడుమ బోనం ఎత్తుకుని వస్తున్న అమ్మవారికి యువకులు నృత్యాలతో స్వాగతం పలికిన విధానం చూపరులను ఆకట్టుకుంది. ముక్కోటి దేవతల తమ్ముడు పోతురాజు వేషం వేసుకున్న వేషధారకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులందరికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమాల్లో దేవర బాలలు రాజి, శివ, పింకి, నందిగామ రాము, ఆర్.కొత్తగూడెం మహేష్, కుమ్మారమ్మ, ఎటపాక యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నరకయాతన

**-జడ్డి కట్టి ... వాగులు దాటుతూ ప్రయాణం**
**-మృతదేహాన్ని తరలించేందుకు ఆదివాసీల పాట్లు**
**-ఎట్టకేలకు స్వగ్రామం చేరిక**
**-అంత్యక్రియలు పూర్తి**
**-అదో విషాధకర సంఘటన**

చర్ల, ప్రభాతవార్త :



మారుమూల గ్రామాల ఆదివాసీల పరిస్థితి అత్యంత విషాధకరం. వర్షాకాలం వచ్చిందంటే చాలు వారు ప్రాణాలు గుప్పిటల్లో పెట్టుకుని జీవించాలి. ఎవరికైనా అనారోగ్యం సోకితే వైద్యశాలకు చేరుకోవాలంటే నరకయాతన తప్పదు ...

ఛత్తీస్‌ఘడ్‌లోని కిష్టారం పంచాయతీ ఆర్లపెంటకు చెందిన రవ్వా దేవా కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో కుటుంబసభ్యులు భద్రాచలంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్పించారు. వైద్య చికిత్సలు చేయించుకునేందుకు ఖర్చుకు మించిన భారం కావడంతో రోగిని తీసుకుని పాలచెల్మ పంచాయతీ పరిధిలోని పారా ఇటాన్ పాడుబైగా చేరుకుని అక్కడ వైద్య చికిత్సలు అందించారు. ఈ క్రమంలోపరిస్థితి విషమించి మృతిచెందాడు. మృతదేహాన్ని గ్రామానికి తీసుకురావడానికి కుటుంబసభ్యులు పడరాని పాట్లు పడ్డారు. మృతదేహాన్నిమంచంలో పడుకోబెట్టి తాళ్ల సాయంతో జడ్డి కట్టి కాలినడకన గ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అయినా ఇబ్బందులు పడుతూ 20 కిలోమీటర్ల కాలినడకన జడ్డీ మోస్తూ ఎట్టకేలకు స్వగ్రామమైన ఆర్లపెంటకు చేరుకుని మృతదేహానికి అంత్యక్రియలు చేశారు.



## పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**గ్రూప్-I ఉచిత శిక్షణ తరగతులను పరిశీలించిన కలెక్టర్**

ఖమ్మం, విద్యావిభాగం, జులై 22, ప్రభాతవార్త:



లక్ష్య సాధనకు ఏకాగ్రత పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్ తెలంగాణ వెనుకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రంలో గ్రూప్-1 ఉద్యోగార్థులకు చేపట్టిన ఉచిత శిక్షణా తరగతులు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు అనుసరించాల్సిన వ్యూహాన్ని గురించి కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్‌ను అనుసరించాలని ఆయన అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆయన అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేరుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనికావద్దని ఆశావాహ దృక్పదంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలుచుకోవాలని అన్నారు. చదువుతో పాటు అరగంట ఆటలు, వ్యాయామానికి ఖచ్చితంగా కేటాయించాలన్నారు. మానసికంగా దృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా పరిష్కారానికి యోచన చేయాలన్నారు.లక్ష్య సాధనకు వనరులు ఎప్పుడు అడ్డంకి కాదని ఆయన తెలిపారు. వనరులు సృష్టించుకోవాలని అవకాశాలు విజయానికి మెట్లుగా మలచుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ ఉద్యోగార్థుల సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ట, స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత తదితరులు ఉన్నారు.

## దాశరథి కృష్ణమాచార్యులు ధన్యజీవి

**తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా దాశరథి**

కార్పొరేషన్, జులై 22, ప్రభాతవార్త:



దాశరథి కృష్ణమాచార్యులు జయంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆయన్ని స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. నాడు దాశరథి రగిల్చిన చైతన్యస్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కావాల్సిన సంకల్పబలాన్ని ఇచ్చిందని నామ పేర్కొన్నారు. దాశరథి కృష్ణమాచార్యులు తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, కవి, రచయిత అని అన్నారు. ఆయన రచనలు తెలంగాణ సాంస్కృతిక సాహితి రంగాల్లో విశేషమైన ప్రభావాన్ని చూపించాయన్నారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఆయనదో విశిష్టశైలని దాశరథి గారు తన సాహిత్యంతో తెలంగాణ ప్రజల్లో దేశభక్తి, సంఘీభావం, స్వాతంత్ర్య పట్ల అవగాహన పెంపొందించారని నా తెలంగాణ కోటి రతనాల వీణ అనే పంక్తి ఆయన రచనలోని ఒక ప్రముఖమైనదిగా నామ పేర్కొన్నారు. ఇది తెలంగాణ ప్రాంతం యొక్క సౌందర్యాన్ని మరియు వైభవాన్ని వర్ణిస్తుంది. మా నిజాం రాజు జన్మజన్మల బూజుఅనే మాటలు దాశరథి రచనలోని నిజాంపాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న నిర్భందాన్ని బాధలను ప్రతిబింబిస్తుందన్నారు. దాశరథి రచనలను పరిశీలిస్తే ఆయన తెలంగాణ ప్రజల జీవన స్థితిగతులను, వారి సమస్యలను ఆశయాలను ప్రతిబింబిస్తూ ఉంటారు. తెలంగాణ బాష, సంస్కృతి, సాంప్రదాయాలను సాహిత్యంలో అత్యంత రమ్యంగా, ప్రేరణాత్మకంగా వర్ణించడంలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి రాసినపాటలు,కవితలు ఇప్పటికి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయి. ఆయన సాహిత్యక ఋషి తెలంగాణ ప్రాంతం యొక్క సాహితి వైభవాన్ని సమర్థంగా ప్రతిబింబించడమే కాకుండా తెలంగాణ సమాజంలో మార్పు తీసుకురావడంలో కీలకపాత్ర వహించిందని నామ తెలిపారు. దాశరథి బాల్యం, చదువు తాను ప్రాతినిధ్యం వహించిన ఖమ్మంపార్లమెంట్ నియోజకవర్గ పరిధలో ఉండటం చాలా సంతోషంగా ఉందని నామ అన్నారు.

## కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన బిఆర్ఎస్ నేతలు

ఖమ్మం, జులై 22, ప్రభాతవార్త:



టిఆర్ఎస్ నేతలు సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ని కలిసి చింతకాని మండలం, పొద్దుటూరు గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు ప్రభాకర్ ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పాముకాటుతో వైద్యం పొందేందుకు వెళ్లిన రైతు పట్ల నిర్లక్ష్యం వహించిన సంఘటనపై విచారణ జరిపించాలని, ఇటీవల దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారంపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యే తాతా మధుసూదన్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంలు ఉన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**



## తెలంగాణ వైతాళికుడు దాశరథి కృష్ణమాచార్య

ఖమ్మం రూరల్, జులై 22, ప్రభాతవార్త:

నా తెలంగాణ కోటి రత్నాల వీణాను మీటి, కలంబట్టి గళం విప్పిన ప్రముఖ కవి దాశరథి కృష్ణమాచార్యుల జయంతిని రూరల్ మండలంలోని మంగళగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. తొలుత దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ వైతాళికుడు దాశరథి అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి దాశరథి స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. వారి రచనలు ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా ఉద్యమ స్ఫూర్తిని రగిలించాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యాదగిరి, శ్రీదేవి, పంజాల ఐలయ్య, బి.శ్రీనివాసరావు,డివిఎన్‌రెడ్డి, జయరాజ్, కుద్దూస్, కిస్తూ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**

కార్పొరేషన్, జులై 22, ప్రభాతవార్త:

నగరంలో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్



కమీషనర్ అభిషేక్ అగస్త్య ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 34 వినతులు రాగా అవి త్వరగా పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. రెవిన్యూ కంప్లెంట్స్ ఎక్కువగా రాగా ఆర్ఓకి ఆ కంప్లెంట్స్‌ని త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. అదే విధంగా టౌన్ ప్లానింగ్, బర్త్ అండ్ డెత్ శానిటేషన్ మీద వినతులు రాగా ఆ వినతులని సంబంధిత అధికారులకు ఇచ్చి త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది.

## రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగించాలి

**ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామయ్య**

కార్పొరేషన్, జులై 22, ప్రభాతవార్త:



ఖమ్మం పారిశ్రామిక వాడలో ఐఎఫ్‌టియు నగర కమిటి ఆధ్వర్యంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభలో సోమవారం ముఖ్య అతిథిగా ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాలు నిర్వహించాడని 50ఏళ్ల విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎనలేని త్యాగం చేశారని ఆయన నమ్మిన సిద్ధాంతం సోషలిజం కోసం సమ సమాజ స్థాపన కోసం పోరాడిన ఉద్యమాల సూరీడు చంద్రశేఖర్ అన్న అనేక నిర్బందాలు పోలీస్ ఎన్‌కౌంటర్‌లను ఎదుర్కొన్న ధీశాలి అని అఖిల భారత స్థాయిలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించాడని అతని ఆశయాల వెలుగులో ప్రతి ఒక్కరు పార్టీ శ్రేణులు పయనించి బలమైన విప్లవోద్యమాన్ని నిర్మించాలని రామయ్య అన్నారు. ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాలో కార్మికుల హక్కుల కోసం తన వంతు కృషి చేసేవాడని కార్మికుల అండగా ఉంటూ కార్మిక ఉద్యమాలని బలోపేతం చేసిన దాంట్లో కామ్రేడ్ చంద్రశేఖర్ ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు ఖమ్మం నగర అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి లక్ష్మీనారాయణ, కె.శ్రీనివాసు పార్టీ వన్‌టౌన్ నాయకుడు నాగయ్య ఐఎఫ్‌టియు ఖమ్మం ఏరియా నాయకులు బొమ్మకంటి రమేష్,శ్రీను, ఉప్పలయ్య, సురేష్ చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సీనియర్ సింగర్ వి.వి.రెడ్డికి స్ఫూర్తి ప్రధాత అవార్డు ప్రదానం

ఖమ్మం కల్చరల్, జులై 22, ప్రభాతవార్త:



కరీంనగర్ ఫిల్మ భవనంలో ఆర్యాణి సకల కళావేదిక సంస్థ ఆధ్వర్యంలో శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ ద్వారా నిర్వహించిన కార్యక్రమంలో స్వరసుధ ఉపాధ్యక్షులు ప్రముఖ సీనియర్ సింగర్ వి.వి.రెడ్డి ఖమ్మం వాసి స్ఫూర్తి ప్రదాత అవార్డును అందుకున్నారు. స్వర్ణ కంకణధారణతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యాణి సకల కళావేదిక సంస్థ అధ్యక్షులు దూడపాక శ్రీధర్, కార్యదర్శి మణి రాయల్, విశ్వ విఖ్యాత ఆర్ట్ అండ్ కల్చరల్ ఆకాడమీ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు వివిధ రంగాల ప్రముఖులు, ఖమ్మం స్వర మధురిమ అధ్యక్షులు ఇనపల్లి నగేష్ పాల్గొన్నారు.




## రహదారిపై వరద ఉధృతిని పరిశీలించిన సీఐ

**అప్రమత్తంగా ఉండాలి ప్రజలకు సూచన**

కరకగూడెం,ప్రభాతవార్త:



గత 5 రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏడూళ్ల బయ్యారం సీఐ అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో



సోమవారం కరకగూడెం మండల పరిధిలోని సమత్ భట్టుపల్లి వద్ద బుడిదవాగు, కలవలనాగారం వద్ద రంకుల వర్రె, గోవిందాపురం సమీపంలోని దుప్పితోగు వాగులు బ్రిడ్జీలు వరద ఉధృతికి నిటమునిగిపోగా రాకపోకలు నిలిచిపోయాయి.విషయం తెలుసుకున్న ఏడూళ్ల బయ్యారం,సీఐ వెంకటేశ్వరరావు,ఎస్ఐ రాజ్‌కుమార్,కరకగూడెం ఎస్ఐ రాజేందర్ ఘటనా స్థలానికి చేరుకొని వరదలను పరిశీంచారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వరద ముప్పు పెరగటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వరదలు ఇలాగే కొనసాగితే బాధితులకు తగిన ఏర్పాట్లు చేయాలని,అత్యవసర పరిస్తితుల్లో సహాయం అందిచాలని అధికారులకు సూచించారు.

## ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఏఈఓ లక్ష్మణ్‌రావు**



పినపాక, జులై 22, ప్రభాతవార్త

కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి వరద ముంపు ప్రమాదం ఉన్న గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్‌రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని చింతల బయ్యారం గ్రామాన్ని సోమవారం సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ గోదావరి వరద మరింత పెరిగే నేపథ్యంలో గ్రామస్తులు అప్రత్తంగా ఉండి అధికారులకు సహకరిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. గోదావరి వరద మరింత పెరిగే అవకాశం ఉన్నందున ఇప్పటికే భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ క్రమంలో ముంపు ప్రభావిత ప్రాంతాల ప్రజలను మరింత అప్రమత్తంగా ఉంచాలని, దానికి తగిన చర్యలు స్థానిక అధికారులు తీసుకోవాలని అధికారులు సూచించినట్లు ఆయన తెలిపారు.

## వరద ముంపును నివారించేందుకు చర్యలు తీసుకోవాలి

**గ్రీవెన్స్‌లో సామాజిక కార్యకర్త బాబురావు వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 22 :



మణుగూరు పట్టణంలో వరద ముంపు నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో వినతి పత్రం అందజేసినట్లు సామాజిక కార్యకర్త కర్నే బాబురావు తెలిపారు. పట్టణంలో కట్టువాగు, మొట్లవాగు వరద ఉధృతికి పలు ప్రాంతాల్లో వరద ముంపుకు గురవుతున్నాయని, మణుగూరు మున్సిపాలిటీ, మండలంలోని గ్రామపంచాయతీల్లో చెత్తచెదారం పేరుకుపోయి వరద నీరంతా రోడ్డుపైకి, ఇళ్లలోకి వస్తుందని, డ్రైనేజీలు సరిగా శుభ్రం లేక దుర్వాసన కొడుతున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## గ్రామపంచాయతీలో సమస్యలు పరిష్కరించాలి

**గ్రీవెన్స్‌లో కర్నే రవి వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 22 :



మణుగూరు మండలంలోని ముత్యాలమ్మనగర్, తోగ్గూడెం, గుట్టమల్లారం, కట్టుమల్లారం, సమితిసింగారం గ్రామపంచాయతీలోని ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు విన్నతించినట్లు సామాజిక కార్యకర్త కర్నే రవి తెలిపారు.

## పోటెత్తుతున్న గోదావరి

**ముంపు ప్రాంతాల్లో పర్యటించిన అధికారులు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 22 :

మండలంలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు నిండి మత్తడి పడుతున్నాయి. మండలంలో గోదావరి వరద పోటెత్తుతుండటంతో సోమవారం లోతట్టు ప్రాంతాలతోపాటు గోదావరి వరద ముంపు గ్రామాల్లో మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీవో వెంకటేశ్వరరావు, సీఐ సతీష్‌కుమార్‌లు పర్యటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోదావరి వరద ఉధృత్తి పెరుగుతుండటంతో ముంపు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చిన్నరావిగూడెం, అన్నారం, కమలాపురం, చిన్నరావిగూడెం ఎస్టీ కాలనీల గ్రామాల ప్రజలు అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలివచ్చేందుకు సిద్దంగా ఉండాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు, ఆయా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అధికారులు సమన్వయంతో ప్రజలను పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు అన్ని సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ కృష్ణ, ఆర్ఐ లీలావతి, పోలీసు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ సిలిండర్ పేలి కారు దగ్ధం

**ఇద్దరికి తీవ్ర గాయాలు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 22 :



మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్ గ్రామం వద్ద సోమవారం కారులో గ్యాస్ సిలిండర్ పేలి కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగా యాలు అయ్యాయి. మండలంలోని శ్రీశ్రీనగర్‌కు చెందిన సింగరేణి ఉద్యోగి రామ్మోహన్ అతని భార్య జోస్నరాణి కారులో ప్రయాణిస్తుండగా గ్యాస్ సిలిండర్ పేలిపోవడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగి కారు పూర్తిగా కాలిపోయింది. కారులో ప్రయాణిస్తున్న రామ్మోహన్, జోస్నారాణిలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలిసిన పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పారు. ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని పీవీ కాలనీ సింగరేణి ఆసుపత్రికి తరలించగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం సింగరేణి మేయిన్ ఆసుపత్రికి తరలించారు. మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ నాయకులు వై.రాంగోపాల్‌లు ప్రమాదంలో గాయపడిన వారి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరినట్లు తెలిపారు. వి.ప్రభాకర్‌రావులు ప్రమాదంలో గాయపడిన దంపతులను పరామర్శించారు.

## సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వరరావు

పినపాక, జులై 22, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా వి.వెంకటేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ల బదిలీలో భాగంగా గతంలో ఇ.బయ్యారం సిఐగా పని చేసిన టి.కరుణాకర్ అశ్వారావుపేటకు బదిలీపై వెళ్లగా ఇంటిలిజెన్సీ విభాగంలో పని చేసిన వెంకటేశ్వరరావు ఇ.బయ్యారం సిఐగా బదిలీపై వచ్చారు.

## వర్షపు నీటిలోనే ఆఫీసు పనులు

**వరదను నియంత్రణకు చర్యలు తీసుకోని అధికారులు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 22 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపూరం భూగర్భగని ఫిట్ ఆఫీసు జలమయంతో నిండు కండను తలపిస్తుందని వర్షపు నీటిలోనే ఆఫీసు పనులు జరుగుతున్నాయని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. యాజమాన్యానికి కార్మికుల సంక్షేమంపై పట్టింపు లేదని కార్మికుల వ్యక్తిగత ఫైళ్లకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఆఫీసు పనుల కోసం వచ్చే కార్మికులు వర్షపు నీటిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వర్షం వస్తే ఆఫీసులోకి నీరు వస్తుందని పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఏరియా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వరద నియంత్రణకు చర్యలు తీసుకుంటే నీటిలోనే ఆఫీసు పనులు చేసుకునే దుస్థితి వచ్చేది కాదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు కార్మికుల వ్యక్తిగత ఫైళ్లను భద్రపరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఫైళ్లు తడవకుండా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 22 :



మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులు వి.రాఘవయ్య, బి.నాగేశ్వరరావు, ఎస్కే యూసఫ్‌లు బదిలీపై వెళ్తున్న సందర్భంగా సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఎంఈవో వీరస్వామి, ఏపీఎం అహ్మదుల్లా, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ అధికారికి ఘనంగా సన్మానం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** ఈ నెలలో పదవి విరమణ పొందుతున్న జీఎం(సేఫ్టీ)కార్పోరేట్ గురువయ్యను ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సోమవారం ఇల్లెందు ఏరియా పర్యటనకు వచ్చిన ఆయనను స్థానిక వైసీవోఏ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఏరియా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడతూ సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని ఐ.టి అప్లికేషన్స్ పునరుదర్దరణ చేయుటకు కృషి చేశారన్నారు. ప్రాజెక్టు ప్లానింగ్, రిసోర్స్ డెవలప్మెంట్, జీఎం(సెప్టీ) కార్పోరేట్ నందు విధులు నిర్వహిస్తూ తనకంటూ గుర్తింపును తెచ్చుకున్నారని తెలిపారు. రపమాదాలను నిర్మూలించేందుకు నూతన విధానాలతో ఉద్యోగుల భద్రతకు కొత్త సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. అధికారులకు , ఉద్యోగులకు రక్షణపై పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జీఎం మల్లారపు మల్లయ్య, కేవోసీ పీవో వి.శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, శివశంకర్, డీజీఎం(సివిల్)రవికుమార్, డీజీఎం(సర్వే)బాలీజీ నాయుడు, ధనుంజయ్‌రెడ్డి, దలీప్‌కుమార్, పూర్ణచందర్, మధు, మహేశ్; యూసఫ్, క్రిష్టోఫర్, పవన్, నాగేశ్వర్‌రావు, శివకుమార్, సాయిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## రాయల చంద్రశేఖర్ ఆశయాలను సాధిద్దాం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** న్యూడెమొక్రసీ మాస్‌లైన్ కేంద్రక కంట్రోల్ కమిటీ ఛైర్మన్‌గా, కేంద్ర కమిటీ సభ్యుడిగా రాయల చంద్రశేఖర్ ఎదిగారని ఆయన మృతి కార్మికలోకానికి తీరని లోటని పార్టీ పట్టణ కార్యదర్శి యాకూబ్ షావలి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్మికుల మస్టర్ అడ్డావద్ద రాయల సంతాప సభను ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాల రాజకీయ జీవితంలో విద్యార్థి దశ నుంచి రైతు ఉద్యమం వరకు పార్టీ ఇచ్చిన కర్తవ్యాలను సమర్థవంతగా నిర్వర్తించిన పనిచేశారన్నారు. ఆయన ఆజీవింత కాలం దేశంలో అసమానతలు తొలగిపోవాలని మనుషుల మధ్య దోపిడి అంతమొందాలని, సమసమాజ స్థాపన కోసం పాటుపడ్డాడని తెలిపారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గ మహేశ్, కాశబోయిన సదా, సంజు, నందు, ప్రకాశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుండాల ఉద్యమాలలో రాయల పాత్రకీలకం



**గుండాల, ప్రభాతవార్త:** ఏజెన్సీ ప్రాంతమైన గుండాలలో చేపట్టిన ఉద్యమాలలో రాయల పాత్ర కీలకమైనదని ఆయన మృతి పార్టీకి తీరనిలోటని సిపిఐ(ఎంఎల్)ప్రజాపంథా మాస్‌లైన్ జల్లా నాయకులు మాచర్ల సత్యం, మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, పున్యం బక్కయ్యలు అన్నారు. సోమవారం మండలంలోని నడిమిగూడెం, మోదులగూడెం గ్రామాలలో రాయల సంతాప సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విప్లవ వారసత్వంగల కుటుంబంలో జన్మించిన రాయల 50ఏళ్లుగా విప్లవ భావాలతో ఉద్యమాలను చేపట్టాడన్నారు. పార్టీ కార్యకర్తలకు తత్వశాస్త్రం, అర్థశాస్త్రం నిర్మాణం తదితర అంశాలపై భోదించి ఎంతో మందిని నాయకులుగా తయారు చేశాడని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కుటుంబ సమస్యలను ఎదుర్కొన్నాడని ఈ క్రమంలోనే మానసికంగా ఆవేదనకు గురూ ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ఏర్పాటుకు కీలక భూమిక పోషించాడని అన్నారు. జీవించి ఉన్నంత కాలం ఆయనను వేధించి మానసిక క్షభకు గురిచేసిన వారే నేడు ఆయన మరణం పట్ల అబద్దాలు ప్రచారం చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ రాజకీయ అవహేలన చేస్తున్నారని వారి దుర్బుద్ధిని నాయకులు, ప్రజలు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పూనెం మంగయ్య, పుణ్యం సుధాకర్, జబ్బ నర్సింహారావు, కొమరం సమ్మయ్య, సాంబశివరావు, పాల్గొన్నారు.

## కామేపల్లి నూతన ఎస్సై సాయికుమార్‌ను సన్మానించిన బీఆర్ఎస్



**కామేపల్లి, జూలై 22 ప్రభాతవార్త:** కామేపల్లి నూతన ఎస్సై బి.సాయికుమార్‌ను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శి కాట్రాల రాంబాబు, మండల ఉపాధ్యక్షులు సామా మోహన్‌రెడ్డి, కొత్త లింగాల కోట మైసమ్మ తల్లి దేవస్థానం మాజీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, కామేపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మన్ తీర్థాల చిదంబర్‌రావు, మండల నాయకులు చిప్పలపల్లి శ్రీనివాస్‌రావు, మూడు కృష్ణప్రసాద్‌నాయక్, ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, జోగ్గూడెం మాజీ సర్పంచ్ జర్పుల భగవాన్, వడియాల కృష్ణారెడ్డి, బట్టు శంకర్‌నాయక్, తూము బాబు, కొనకంచి శంకర్‌రావు, జాస్తిపల్లి మాజీ ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య, బత్తుల వెంకటస్వామి, ఆదూరి ప్రసాద్, యలమద్ది రాంబాబు,కన్నమాల రాంబాబు, మంచాల వెంకన్న, కామ వెంకన్న, మీరా తదితరులు పాల్గొన్నారు.

## సహాయక చర్యల్లో పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావాలి

### పునరావాస కేంద్రాలుగా పార్టీ కార్యాలయాలను సిద్ధం చేయాలి

**కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:** భారీ వర్షాలు, వరదలతో గోదావరి పరివాహక ప్రాంతాలతో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను సహాయ, సహకారాలు అందించి అండగా నిలవాలని పార్టీ శ్రేణులకు, రెడ్ షర్ట్ వలంటీర్లకు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. స్థానిక శేషగిరి భవన్‌లో ఆయన మాట్లాడుతూ... గోదావరి నది మొదటి, రెండవ ప్రమాద హెచ్చరిక దాటి ఉధృతంగా ప్రవహిస్తోందని, ఇప్పటికే చాలా ఏజెన్సీ గ్రామాల వరదల్లో చిక్కుకోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితిలో బాధజతులకు అండగా నిలవాలని, ప్రభుత్వ అధికారులను సంప్రదించి వారితో పాటు సహాయక చర్యల్లో పాల్గొనాలని కోరారు. అధికార యంత్రాంగం స్పందిస్తున్న తీరును స్వాగతిస్తున్నామని అన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు సేవలను కొనసాగించాలని కోరారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

**గుండాల, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగానికి పెద్దపీఠ వేయాలని 30శాతం నిధులను కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే షాహిద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 10శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30శాతం నిధులను కేటాయించాలన్నారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించేందుకు, బలోపేతం చేసేందుకు అధిక నిధులు కేటాయించాలని అన్నారు. గడిచిన పదేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పట్టించుకోకుండా నీర్వీర్యం చేశాయన్నారు. తెలంగాణ విభజన హామీ ప్రకారం ప్రతి జిల్లాకు నవోదయ పాఠశాలను, ఐఐటి, ఐఐఎం విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలన్నారు. జరగబోయే అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యపై ప్రజలకు నమ్మకం కలిగేలా విద్యాబోధన, మౌళిక సదుపాయాలను కల్పించాలని పేర్కొన్నారు.

### పలువురికి ఛైర్మెన్ దమ్మా లపాటి నివాళులు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు పట్టణం పురపాలకంలో పనిచేసి అనారోగ్యంతో మృతిచెందిన మాతంగి రాజయ్య భౌతిక కాయాన్ని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు సందర్శించి పూలమాలలతో నివాళులు అర్పించారు. అదే విధంగా పట్టణంలోని 9వ వార్డుకు చెందిన దళిత నాయకుడు చీకుర్తి ప్రభాకర్ గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఛైర్మెన్‌తో పాటు కౌన్సిలర్లు అంకెపాక నవీన్, రేళ్ల నాగలక్ష్మి, కుమ్మరి రవిందర్ ఉన్నారు.

### మృతుల కుటుబాలకు మడత ఆర్థిక సహాయం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** గుండెపోటుతో ఇల్లెందు పట్టణంలోని 9వ వార్డుకు చెందిన టీఎమ్మార్పీఎస్ దళిత నాయకుడు చీకూర్తి ప్రభాకర్, 22వ వార్డుకు చెందిన సీనియర్ ఎస్ఎంఆర్ కార్మికుడు మాతంగి రాజయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఇల్లెందు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ మడత వెంకట్ గౌడ్ భౌతిక కాయాలను సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం మృతుల కటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని వ్యక్త పరిచారు. అంతే కాకుండా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అధైర్యపడొద్దని ఎటువంటి ఇబ్బందులొచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో హోటల్ సత్యం, ఐఎన్‌టీయూసీ నాయకులు మహబూబ్, ముత్యాల శ్రీనివాస్, రమేశ్‌గౌడ్, మామిడి శివ, స్వామినాయక్, పాలడుగు రాజశేకర్, భరత్, కొర్లపాటి కిరణ్, ఆదూరి రవి, నెమలి ధనలక్ష్మి, కంది సదానందం, గోపి, వినయ్, విన్నూ ఉన్నారు.

# అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**-అధికారులు రోజువారీ పర్యవేక్షణ చేపట్టాలి**

**-అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

*నేలకొండపల్లి, జూలై 22 ప్రభాతవార్త:*

అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. అభివృద్ధి పనులు అగ్రిమెంట్ ప్రకారం జరిగే విధంగా, అధికారులు రోజువారీగా పర్యవేక్షించాలని, అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆధేశించారు. రహదారి పనుల్లో గృహాలు



ఉన్నచోట సైడ్ డ్రయిన్‌ల పనులు పూర్తి చేయాలని ఆయన చెప్పారు. సోమవారం రాత్రి నేలకొండపల్లి గ్రామం నందు రూ.15.00లక్షల వ్యయంతో నిర్మించనున్న మూడు సైడ్ డ్రయిన్‌ల నిర్మాణాల పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. నేలకొండపల్లి ఫోటో,వీడియోగ్రాఫర్



కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అలాగే, బోదులబండ గ్రామం నందు బైరవునిపల్లి క్రాస్‌రోడ్ నుండి పైనంపల్లి, బోదులబండ మీదుగా కోనాయిగూడెం గ్రామం వరకు రూ.799 లక్షల వ్యయంతో నిర్మించనున్న రహదారి అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. అంతేకాక, రూ.10.00లక్షల వ్యయంతో నిర్మించనున్న బోదులబండ ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలక్టర్ ముజమ్మిల్‌కాన్, ఆర్అండ్‌బి

ఎస్ఈ హేమలత, ఖమ్మం ఆర్‌డివో గణేష్, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి.మాలతి, పిఆర్‌ఇఇ వెంకటరెడ్డి, నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ కే.గౌరిశంకర్, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, నేలకొండపల్లి-1 ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, నేలకొండపల్లి-2 ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, బోదులబండ ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, చెరువు స్వర్ణ, వంగవీటి నాగేశ్వరరావు, మైసా శంకర్, మామిడి వెంకన్న, వజ్జ శ్రీనివాసరావు, కడియాల శ్రీనివాసరావు, రేగూరి



హనుమంతరావు, దోసపాటి చంద్రశేఖర్, మీసా ముత్తయ్య, కొడాలి గోవిందరావు, అనంతు కాశయ్య, గుండా బ్రహ్మం, లక్కం ఏడుకొండలు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కట్టెకోల నాగేశ్వరరావు, బచ్చలకూరి నాగరాజు, మీసా నాగేశ్వరరావు, కట్టెకోల నాగార్జున, జెర్రిపోతుల సత్యనారాయణ, రాయపూడి నారాయణరావు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, జెర్రిపోతుల అంజనీ, రాయపూడి శ్రీనివాసరావు, గోళ్ళ శ్రీనివాసరావు, కడియాల నరేష్, వివిద ప్రభుత్వ శాఖల మండల అధికారులు, ఫోటో, వీడియోగ్రాఫర్స్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## విప్లవోద్యమ మార్గదర్శి రాయల



*దమ్మపేట, జూలై 22 ప్రభాతవార్త:*

విప్లవోద్యమమార్గదర్శి కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అని ప్రగతిశీల రైతు సంఘ నాయకులు పండూరి వీరబాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రజాపంథా కార్యాలయంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రాయల చంద్రశేఖర్‌కు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్‌లైన్ కేంద్ర కమిటి నాయకులు, కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అయిన రాయ మరణం విప్లవోద్యమానికి తీరని లోటని ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. విప్లవోద్యమ నిర్మాణం కోసం రహస్యం గాను, బహిరంగం గాను కృషి చేసిన స్ఫూర్తిప్రదాన అని అన్నారు. రాష్ట్ర స్థాయిలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో రైతాంగ ఉద్యమం కోసం కృషిచేశారని తెలిపారు. ఆయన మృతికి మండల కమిటి తరపున సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జుంజునూరి నాగరాజు, రొక్కాల అనిల్ కుమార్, సేలం రాజు, కనకపూడి గోపి, గంగాధర్, నాగమణి, ముక్తేశ్వరి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి



*దమ్మపేట, జూలై 22 ప్రభాతవార్త:*

మధ్యాహ్నభోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలపై మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పిఎ నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. అర్జున్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్నభోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలని, బడ్జెట్ సమావేశాల్లో చర్చ జరిపి గుడ్డుకు అదనగా బడ్జెట్ కేటాయించాలని, యూనఫాం ఇవాల్లని, ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఈశ్వరమ్మ, జ్యోతి, సత్యవతి, శ్రీలత, దేవి, ఆమని తదితరులు పాల్గొన్నారు.

## కొత్త న్యాయచట్టాల్లో సవరణ చేయాలి

*ఖమ్మం లీగల్, జులై 22, ప్రభాతవార్త:*



కొత్త న్యాయ చట్టాల సవరణతో పాటు, సెంట్రల్ నోటరీ పబ్లిక్ అపాయింట్మెంట్ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లు తదితర అంశాలపై రాజ్యసభలో బిఆర్ఎస్ తరపున మాట్లాడాలని కోరుతూ ఖమ్మం బార్ అసోసియేషన్ ప్రతినిధులు డిల్లీలో ఆ పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రను కోరారు. ఈ మేరకు తాళ్లూరి దిలీప్ చౌదరి ఆధ్వర్యంలో ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, సంక్రాంతి రాజశేఖర్ తదితరులు సోమవారం ఢిల్లీలో పలువురు ఎంపీలను కలిసి వినతిపత్రాలు అందజేశారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు చేసిన విజ్ఞప్తిపై కేంద్రన్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌కు బీఆర్ఎస్ పార్టీ పక్షాన లేఖ రాయడంతో పాటు సభలో ప్రస్తావన కూడా తెస్తానని హామీ ఇచ్చారు. సెంట్రల్ నోటరీస్‌లను కాల్ ఫర్ చేయాలని న్యాయవాదులు ఎంతో కాలంగా పోరాడుతున్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు. కొత్త న్యాయ చట్టాలపై కూడా సమీక్ష జరపాలని విజ్ఞప్తులు వస్తున్న విషయాన్ని, అడ్వకేట్ ప్రొడక్షన్ బిల్ మీద కూడా మాట్లాడతామని రవిచంద్ర హామీ ఇచ్చారు.

## షరతులు లేని రుణమాఫీ అమలు చేయాలి

*అశ్వారావుపేట రూరల్, జూలై 22 ప్రభాతవార్త:*



బ్యాంక్‌లో రుణం తీసుకున్న ప్రతీ రైతుకు రుణమాఫీ అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బ్యాంక్‌లో ఉన్న ప్రతీ రైతు అప్పును మాఫీ చేస్తానన్న కాంగ్రెస్ అధికారం వచ్చాక రుణమాఫీ విషయంలో షరతులు పెడుతున్నారని అన్నారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ప్రామాణికం అంటూ తప్పించుకునేందుకు చూస్తున్నారని ఆరోపించారు. రైతు తీసుకున్న అప్పును బేషరతుగా మాఫీ చేయాలని, రైతు భరోసా ఇవ్వాలని, వరదలకు నష్టపోయిన నిర్వాసితులను ఆదుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొక్కెరపాటి పుల్లయ్య, పిట్టల అర్జునరావు, చిరంజీవి, గడ్డం సత్యనారాయణ, గోవిందు, సోడెం ప్రసాద్, వెంకటేశ్వరావు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధిపై ఆర్డీవో స్థాయి విచారణకు సిద్ధమా.?

## - అఖిలపక్షం నాయకుల డిమాండ్

*కొత్తగూడెం టౌన్, జూలై 22 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించేందుకు పాలకపక్షం ముందుకు రావాలని అఖిలపక్షం నాయకులు సవాల్ విసిరారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్రశ్నకు ప్రశ్న సమాధానం కాదని, నాలుగున్నర ఏళ్ల అవినీతిపై సమగ్ర విచారణకు స్థానిక ఎమ్మెల్యే పూనుకోవాలని అనఆర్నరు. మున్సిపాలిటీలో పలు రకాల టెండర్లలో అవినీతి జరిగిందని ఆరోపణలు వస్తుంటే ఎమ్మెల్యే ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. ప్రశినసంచే గొంతుకలను బెదిరింపులతో అణిచివేయాలనుకోవడం వారి అవివేకమని అన్నారు. ప్రశ్నించే పార్టీ ప్రజల వైపు ఉండాలి తప్ప పాలకపక్షం వైపు ఎలా ఎంటుందని అన్నారు. పట్టణంలోని ఐదో వార్డులో సింగరేణి సంస్థ స్థలాన్ని తప్పుడు దృశ పత్రాలతో ఇంటి నంబర్ ఎవరు కేటాయించుకున్నారో ప్రజలందరికీ తెలుసునని, దొంగా దొంగా అన్న చందాను మాట్లాడటం విడ్డూరంగా ఉందని దెప్పి పొడిచారు. పాత కొత్తగూడెంలో పేదలకు ఇచ్చిన ఖాళీ స్థలాల పక్కన రూ.2 కోట్ల విలువైన స్థలాన్ని కబ్జాకు గురైనా స్పందించలేదని, రామవరం ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు అమ్ముకుంటుంది ఎవరో విచారణ జరిపితే లోగుట్టు బయటకు వస్తుందని విమర్శించారు. మున్సిపలన పరిధిలో ఉన్న 16,18 వార్డుల్లో స్మశానాల స్థలాన్ని సైతం కబ్జా చేసి అక్రమ పద్దతిలో ఇంటి నంబర్లు చేపించుకున్న ఘనులు ఎవరని ప్రశ్నించారు. ఇంకా



నిర్మాణాలు కూడా ఎ్ ్రా రి ్త కా నీ డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో చేతి వాటం ప్రదర్శించినర ప్రజా ప్రతినిధులు ఖాళీ స్థళాల పంపణీలో అవకతవలు, దళిత బందు పథంక బినీమాల ద్వారా పొందిన లబ్దిపై ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. పాలకపక్షం తమ చిత్తశుద్దిని నిరూపించుకోవాలని, లేదంటే దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో జేబీ శౌరీ, కామేష్, జలాల్, సాధధిక్ పాషా, మోరె భాస్కర్, వీణ, మోదుగు జోగారావు, పామర్తి అంకినీడు, ప్రసాద్, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## స్నేహితుడి జ్ఞాపకార్థం హెల్మెట్స్ పంపిణీ



అశ్వాపురం,జులై22,ప్రభాతవార్త.
గతనెల రోడ్డుప్రమాదంలో మృతిచెందిన ఆలం రాజు జ్ఞాపకార్థం మృతుని స్నేహితులు మిట్టగూడెం పాఠశాలలో 2004వ సంవత్సరంలో పదవతరగతి చదివిన పూర్వవిద్యార్థులు గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించి వారి చేతులమీదుగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోవడం వల్ల స్నేహితుడిని కోల్పోవడం బాధాకరమని భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా వుండేందుకు ముందస్తు చర్యలలో భాగంగా హెల్మెట్లు పంపిణీ చేయడం శుభపరిమాణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కంజర్ల వాని పూర్వవిద్యార్థులు అనిల్ మహేష్ రాజు జానికిరావు శ్రీను విజయ్ నరేష్ మోహన్‌రెడ్డి వరప్రకాష్ వెంకన్న జగన్ రాజేష్ వెంకటరావు నరేష్ శంకర్ అబ్దుల్ పాసా సాంబయ్య సురేష్ పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలను ఛేదించే క్రమంలో తాత్కాలిక ఆనందాలను త్యజించాలి




అశ్వాపురం,జులై22,ప్రభాతవార్త.
ఉన్నత లక్ష్యాలను ఛేదించే క్రమంలో తాత్కాలిక ఆనందాలను త్యజించాలని ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీవరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ సామాజికసేవ ఒత్తిడిలను అధిగమించడం సమాజంపట్ల గౌరవం పెంచేందుకు బయాలజీ మాస్టారు వీరభద్రం ఆధ్వర్యంలో ప్రతి సోమవారం చివరి పీరియడ్‌లో ఒక్కో అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు. అందులో భాగంగా 8వ తరగతి విద్యార్థులకు సక్సెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శ్రీనివాసరెడ్డి వీరయ్య శ్రీనివాసరావు ఉషశ్రీ మంజుల పిడి సత్తిబాబు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జీఎం సేఫ్టీ గురవయ్యకు సన్మానం



రుద్రంపూర్, జూలై 22 - ప్రభాతవార్త:
సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం సేఫ్టీ గురవయ్యకు ఘన సన్మానం జరిగింది. ఈ నెల 31వ తేదీన ఆయన పదవీ విరమణ సందర్భంగా ఏరియా జీఎం శాలెంరాజు ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. కంపెనీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. వారు వివిధ శాఖల్లో జీఎంగా పనిచేశారని, ముఖ్యంగా ఉద్యోగుల రక్షణ కోసం వారి ఆరోగ్య పరీక్షలను ఆన్‌లైన్‌లో పొందుపరచడంలో ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్‌వోటు జీఎం శ్రీరమేష్, డీజీఎం యోహాను, డీజీఎం శివకేశవరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టాలి....



కారేపల్లి, జూలై 22, ప్రభాతవార్త :
ప్రభుత్వ బీసీ కుల గణన చేపట్టాలని జిల్లా మైనార్టీ నాయకులు ఎస్‌కె గౌసుద్దీన్ సోమవారం పేర్కొన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.... బీసీ కులస్తులకు ప్రజా స్వామ్యంలో న్యాయం జరగాలంటే బీసీ కులగణన ఒక్కటే మార్గమన్నారు. కులగణన అనంతరం మెజార్టీ కులస్తులు ఉన్న గ్రామాలలో, పట్టణాలలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు పోటీ చేసే అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికలలో బీసీలు పోటీ చేస్తే పరిపాలనలో వారు కూడా భాగస్వాములు అవుతారని, తద్వారా సుపరిపాలనకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ ఖలీలుల్లాఖాన్, మైనార్టీ నాయకులు సద్దాం, ఫిరోజ్, సింగరేణి మాజీ ఉప సర్పంచ్ మణికొండ నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొణిదెల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల కోసం రోడ్డుపై విద్యార్థులు బైఠాయింపు



కారేపల్లి, జూలై 22, ప్రభాతవార్త :
మండల పరిధిలోని జైత్రమ్‌తండా ప్రాథమిక పాఠశాలలో తమకు టీచర్లు కావాలని సోమవారం విద్యార్థులు రోడ్డుపై బైఠాయించారు. ఈ పాఠశాలలో సుమారు 70మంది విద్యార్థులు ఉన్నారు. కానీ పాఠశాలలో ఒక్కడే ఉపాధ్యాయుడు ఉండడంతో గిరిజన విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని, 70మంది విద్యార్థులకు తరగతులకు అనుగుణంగా ఉపాధ్యాయులు కేటాయించాలని పలుమార్లు విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాధికారికి తెలిపినా పట్టించుకోవడం లేదని నిరసన వ్యక్తం చేస్తూ సోమవారం విద్యార్థులు పాఠశాలకు వచ్చి పాఠశాల ఎదురుగా రోడ్డుపై బైఠాయించారు. డీఈవో మాకు టీచర్లు కావాలంటూ నినాదాలు చేపట్టారు. అక్కడే ఉన్న ఉపాధ్యాయురాలు ఇందిరకు వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతం కావడంతో తమగోడును ఎవ్వరు పట్టించుకోవడం లేదని, కలెక్టర్ స్పందించి తరగతులకు తగిన ఉపాధ్యాయులను కేటాయించాలని ఒకరే ఉపాధ్యాయులు 70మందికి పాఠాలు ఏలా చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బానోత్ మటుకు, గ్రామస్తులు, విద్యార్థుల, తల్లిదండ్రులు తదిరులు పాల్గొని విద్యార్థులతో పాటు రోడ్డుపై బైఠాయించారు.

## మాన్యువల్ పహణీ ద్వారా రుణాలు ఇప్పించాలి...



కారేపల్లి, జూలై 22, ప్రభాతవార్త :
గత ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన ధరణి ద్వారా అనేక మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని బాధిత రైతులకు మాన్యువల్ పహణీ ఇవ్వాలని సోమవారం సింగరేణి మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్‌ను కోరారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే మండల తహశీల్దార్‌కు చరవాణి ద్వారా మాట్లాడి రైతులకు మాన్యువల్ ఫండ్ ఇవ్వాలని కోరినట్లు జిల్లా నాయకులు ఉమ్మడి తిరుపతిరావు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... సింగరేణి మండలంలో రైతులకు పాస్ బుక్ లేని రైతులకు మాన్యువల్ పహణీ ఇచ్చి మళ్ళీ బ్యాంక్‌లలో రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో మైనార్టీ జిల్లా నాయకుల ఎండి యాకుబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## బుగ్గవాగును పరిశీలించిన ఎమ్మార్వో అధికారులు



కారేపల్లి, జూలై 22, ప్రభాతవార్త :
కారేపల్లి మండలం పేరుపల్లి సమీపంలోని బుగ్గవాగును ఎమ్మార్వో ఎస్ సంపత్‌కుమార్ సోమవారం పరిశీలించారు. మండలంఒల వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపోర్లడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. జిల్లా అధికారులు సూచనల మేరకు ఎమ్మార్వో మండల అధికారులతో కలిసి బుగ్గవాగును పరిశీలించి, వాగు ఉధృతి తగ్గేవరకు రాకపోకలను నిలిపివేయాలని మండల అధికారులను ఆదేశించారు. అదే విధంగా గ్రామాలలో కార్యదర్శులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో ఎం రమేష్, ఏపీవో పి అజయ్‌కుమార్, ఎంపీవో పర్వీన్ కైసర్, కార్యదర్శి భూక్యా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్‌కు రేషన్ డీలర్ల వినతి.

కారేపల్లి, జూలై 22,, ప్రభాతవార్త :



గ్రామ పంచాయితీ పరిధిలో గల వ్యవసాయ గిడ్డంగి (గోదాం)ను పౌరసరఫరాల శాఖ గోడౌన్‌గా ఏర్పాటు చేయాలని సోమవారం అదనపు కలెక్టర్‌కు రేషన్ డీలర్లు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో గల గోడౌన్ కారేపల్లి, కామేపల్లి మండలాలకు పౌరసరఫరాల శాఖ గోడౌన్‌గా మార్చాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలరు జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్, జానీమియా, ధరావత్ భద్రునాయక్, అబ్దుల్ మతీన్, గుగులోతు శ్రీను, మంగ్య, మంగతాయారు, చిన్ని నారాయణ, రమేష్, తారాచంద్, సూర్యకుమార్, వీరస్వామి, వెంకన్న, నాగప్రసాద్, ద్రౌపతి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మేదరి ఎలిజిబెత్ రాణిని పరామర్శించిన వైరా ఎమ్మెల్యే



కారేపల్లి, జూలై 22,, ప్రభాతవార్త :
కాంగ్రెస్ పార్టీ కారేపల్లి మండల మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వెంకటేశ్వర్లు అర్ధాంగి మేదరి వీరప్రతాప్ (టోనీ) మాతృమూర్తి అయిన మేదరి ఎలిజిబెత్ రాణి ఆరోగ్యం క్షీణించినందున ఖమ్మం సురక్ష హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సోమవారం ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఎమ్మెల్యే వెంట కారేపల్లి కాంగ్రెస్ నాయకులు బానోత్ రాంమూర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్ల మంజూరు కోసం అనాథలు, అభాగ్యుల ఎదురుచూపు



*పెనుబల్లి, జులై 22, ప్రభాతవార్త*

గత ప్రభుత్వంలో పెన్షన్ల మంజూరులో జరిగిన జాప్యమే ప్రస్తుత ప్రభుత్వంలో కూడా జరుగుతుండటంతో ఎంతో మంది అనాథలు, అభాగ్యులు పెన్షన్ల మంజూరు కోసం ప్రతి నెలా పాత వారికి పెన్షన్లు పడుతుంటే ఆశగా తమ పెన్షన్లు కూడా పడతాయామోనని ఎదురుచూడటం పడకపోవడంతో నిరాశ చెందడం వారికి మామూలైంది. 2022 ఆగస్టు నెల నుండి నేటి వరకు ఎంతో మంది వితంతువులకు, వికలాంగులకు పెన్షన్లు మంజూరు కాగా జీవితాలను దుర్భర పరిస్థితుల్లో వెళ్ళదీస్తున్నారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయిన ఎంతో మంది వృద్ధాప్య పెన్షన్లకు వయసు రాని ఎంతో మంది మహిళలు వితంతు పెన్షన్ల కోసం సంవత్సరాలు తరబడి దరఖాస్తులు చేసి మంజూరు కోసం ఎదురుచూస్తున్నా ప్రభుత్వాలు మారినా, వారి ఆశలు మాత్రం అడియాశలుగానే మిగులుతున్నాయి. బుద్ధిమాన్యం వలన, అనేక ఇతర రోగాల వలన నాలుగు సంవత్సరాలు, ఐదు సంవత్సరాల సమయానికి వికలాంగుల ధృవీకరణ పత్రాలు పొందిన వారికి పెన్షన్ మంజూరు కాకుండానే ధృవీకరణ పత్రాల సమయం అయిపోతుంది. మరి కొంత మంది నానా అవస్థలు పడి సదరన్ క్యాంపులకు వెళ్ళి వికలాంగుల ధృవీకరణ పత్రాలు పొందిన వారు వారికి పెన్షన్ రాకుండానే ఆరోగ్య సమస్యలతో చనిపోయిన వారు కూడా కోకొల్లలు. అంతే కాకుండా గత సంవత్సరంన్నర, రెండు సంవత్సరాల నుండి కుటుంబానికి పెద్ద దిక్కు అయిన ఎంతో మంది మగవారు పూర్తిగా అంగవైకల్యం చెంది, వికలాంగ ధృవీకరణ పత్రాలు పొంది ఉండి కూడా పెన్షన్లు మంజూరు కాకపోవడంతో ఆ కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. కొంత మంది కుటుంబాల్లోని పిల్లలు కనీస సౌకర్యాల్లేక మందులు తెచ్చుకోలేని పరిస్థితుల్లో తనువు చాలిస్తున్న వారు చాలా మంది ఉన్నారు. ఇదే కారణంతో అనేక కుటుంబాలు తమ పిల్లల చదువులను మధ్యలోనే మాన్పించి, పనులకు పంపించి, వారి సహాయంతో కుటుంబాలకు వెళ్ళదీస్తున్న వారు కోకొల్లలు. గత ప్రభుత్వం 57 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తూ గత ఎన్నికల ముందు పెన్షన్లు మంజూరు చేశారు. నాటి నుండి ఎన్నో వేల మంది 57 సంవత్సరాలు నిండి పెన్షన్ల అర్హత ఉన్న వారు కొత్త పెన్షన్ల మంజూరు కోసం ఎదురుచూస్తా ఉన్నారు. మండల పరిధిలో అధికారికంగా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య సుమారు 550 మంది ఉండగా ఇంకా దరఖాస్తు చేసుకోవాల్సిన వారు 57 సంవత్సరాలు నిండి అర్హత ఉన్న వారు మండల పరిధిలో సుమారు మరొక ఐదు వందల మంది ఉండి ఉంటారు. ప్రభుత్వం మారితే తమ బాధలు తీరుతాయని ఆపదలో ఉన్న తమను పెన్షన్ల ద్వారా ఆదుకుంటారని ఆశ పడిన ఆ అభాగ్యుల ఎదురుచూపులు ఎదురుచూపులుగానే మిగిలాయి. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఇకనైనా చిన్న వయసులోనే అనారోగ్య సమస్యలతో భర్తలను కోల్పోయిన వారికి వితంతువు పెన్షన్‌ను వికలాంగుల ధృవీకరణ పత్రం రాగానే వికలాంగుల పెన్షన్‌ను, వృద్ధాప్య పెన్షన్ వయసు రాగానే 57 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్‌ను ఇచ్చే ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని ఆశ పడతా ఉన్నారు.

# నాసిరకం నిర్మాణాలతో కుంగిన తారురోడ్డు

## ప్రమాదకరంగా మారిన రహదారి- రాకపోకలకు అంతరాయం.. కరిగిపోయిన రెండు కోట్లు...





*కల్లూరు, జులై 22, ప్రభాతవార్త*

గత సంవత్సరం క్రితం మండల పరిధిలోని చెన్నూరు, ఎర్రబోయినపల్లి గ్రామాల మీదుగా ఆంధ్రాకు వెళ్ళేందుకు పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ. 2 కోట్లు నిధులతో నిర్మాణాలు చేపట్టారు. ప్రజల సౌకర్యార్థం ఆంధ్రా, తెలంగాణకు ప్రయాణాలకు అనుకూలంగా ఉన్న అనుసంధాన రహదారి రూ. 2 కోట్ల నిధులతో చేపట్టారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి గాను ఎర్రబోయినపల్లి ఊరచెరువు కట్టపై నిర్మించిన బిటి రహదారి కుంగిపోవడంతో ప్రమాదకరంగా మారిందని, ఈ నిర్మాణం నాసిరకంగా నిర్మించినందు వలన కుంగిపోయిందని దీంతో ఈ రహదారిపై ప్రయాణించేందుకు రాకపోకలు చేసేందుకు ప్రయాణీకులు, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని, నాసిరకంగా మట్టి వాడినందున కుంగిపోయిందని, కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని వృదా చేశారని, మట్టిపాలు చేశారని, వర్షానికి రెండు కోట్లు నీటిలో కొట్టుకుపోయాయని కాంగ్రెస్ నాయకులు విలేకర్ల సమావేశంలో ఆరోపించారు. ఉన్నతాధికారులు విచారించి పునర్నిర్మాణం చేయాలని అధికారులను కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సత్యంబాబు, కెవిఆర్, పోట్రు సత్యం, మట్టా రామకృష్ణ, శ్రీను, తాళ్ళ వెంకటేశ్వర్లు, సాంబ, నల్లజాల మంగపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## సండ్ర పరామర్శ



*తల్లాడ, జులై 22, ప్రభాతవార్త*

ఇటీవల తల్లాడలో గుండెపోటుతో మృతిచెందిన దగ్గుల కృష్ణవేణి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోమవారం పరామర్శించారు. కృష్ణవేణి ఐదవ రోజు కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం తండ్రి అప్పిరెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి సోదరులను కూడా సండ్ర పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సెల్ టవర్‌ను తొలగించాలని ముచ్చర్లలో ఆందోళన

*కామేపల్లి, జూలై 22 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సెల్ టవర్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు రోడ్డుపై సోమవారం ఆందోళన నిర్వహించారు. .సెల్ టవర్ కారణంగా తాము అనారోగ్యం బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వెంటనే టవర్‌ను జనావాసాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కోల వెంకటేశ్వర్లు, అప్పారావు, గడేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి

*తల్లాడ, జులై 22, ప్రభాతవార్త*



కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకం వచ్చిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్ వెల్లడించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 14-08-1965 నుంచి 14-08-2006 మధ్యలో జన్మించిన రైతులు మాత్రమే ఈ రైతు భీమాకు అర్హులని ఆధార్ కార్డులో 18 సంవత్సరాలు నిండి 59 సంవత్సరాలు ఉన్న రైతులు మాత్రమే రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కొత్తగా పట్టాదారు వచ్చిన రైతులకు దరఖాస్తు చేసుకోవడానికి 05-08-2024 చివరి తేదీ అని గతంలో భీమా చేసుకున్న రైతులు భీమాలో మార్పులు, చేర్పులు ఆధార్‌లో లేదా నామిని చనిపోతే మార్పుల కోసం 30-07-2024 చివరి తేదీ అని, కొత్తగా పాస్‌బుక్ వచ్చిన రైతు భీమా చేసుకోవడానికి రైతు భీమా దరఖాస్తు, రైతు పట్టాదారు పాస్ బుక (లేదా) తహాశీల్దార్‌తో డిజిటల్ సంతకం అయిన డిఎస్ పేపర్, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, నామినీ మైనర్ అయితే అపాయింటీ మేజర్ అయి ఉండాలని వీరి ఇద్దరి ఆధార్ కార్డు జిరాక్స్‌లను ఎఈఓల సమక్షంలో దరఖాస్తు మీద సంతకం చేసి ఇవ్వాలని ఏఓ విజ్ఞప్తి చేశారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## సత్తుపల్లి రూరల్ సీఐగా ముత్తి లింగయ్య

*పెనుబల్లి, జులై 22, ప్రభాతవార్త*



సత్తుపల్లి రూరల్ సీఐగా ఎంఎల్. ముత్తి లింగయ్య సోమవారం బాథ్యతలు స్వీకరించారు. ఇటీవల సత్తుపల్లి రూరల్ సీఐగా పనిచేసిన వెంకటేష్ అవినీతి ఆరోపణలతో సస్పెండ్ కాగా, గత కొద్ది నెలలుగా ఖాళీగా ఉన్న రూరల్ సీఐ పోస్టుకు మంచిర్యాల సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్ నుండి సోమవారం సత్తుపల్లి రూరల్ సీఐగా ముత్తి లింగయ్య బాథ్యతలు స్వీకరించారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్క రైతుకు ఋణమాఫీ ఇవ్వాలి



*తల్లాడ, జులై 22, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఋణమాఫీ చేస్తామని అమలుచేసిన జీవోను సవరించి, అర్హులైన ప్రతి ఒక్క రైతుకు ఋణమాఫీ చేయాలని రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన తల్లాడలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న వారికే ఋణమాఫీ వర్తిస్తుందని నిబంధనలు పెట్టడం సరైంది కాదన్నారు. రేషన్ కార్డుతో ముడి పెట్టకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్క రైతుకు ఋణమాఫీ ఇవ్వాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా రైతులతో కలిసి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కన్వీనర్ శీలం సత్యనారాయణరెడ్డి, సిపిఎం పార్టీ మండల కన్వీనర్, రైతు సంఘం నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, రైతు సంఘం మం డల కన్వీనర్ నల్లమోతు మోహన్‌రావు, చల్లా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## తల్లాడ మేజర్ పంచాయతీ కార్యదర్శిగా ఎస్‌యుఎంవి. కృష్ణారావు





*తల్లాడ, జులై 22, ప్రభాతవార్త*

తల్లాడ మేజర్ పంచాయితీ కార్యదర్శిగా ఎస్‌యుఎంవి. కృష్ణారావు సోమవారం సాయంత్రం బాథ్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు పనిచేసిన జి. మహేష్ ఎర్రుపాలెం మండలంకు బదిలీ అయ్యారు. పంచాయితీ కార్యదర్శుల బదిలీల్లో భాగంగా కల్లూరు మేజర్ పంచాయితీగా పనిచేస్తున్న కృష్ణారావు తల్లాడకు బదిలీ కాగా ఎంపిడిఓ, ఎంపిఓలను కలిసిన అనంతరం పంచాయితీ కార్యాలయంలో బాథ్యతలు స్వీకరించగా పంచాయితీ సిబ్బంది స్వాగతం పలికారు. కల్లూరు పంచాయితీ సిబ్బంది తల్లాడ వరకు వచ్చి కార్యదర్శికి వీడ్కోలు పలికారు. అనంతరం పంచాయితీ సిబ్బంది స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎం.చంద్రమౌళి, తల్లాడ, కల్లూరు ఎంపిఓలు కొండపల్లి శ్రీదేవి, సురేష్‌లు కార్యదర్శి కృష్ణారావును సీట్లో కూర్చోబెట్టి తల్లాడ పంచాయితీ చరిత్రలోని సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. మరి పంచాయితీ కార్యదర్శిపై ఉన్న అభిమానామా.. లేక తల్లాడ పంచాయితీ కావడం వలన ఈ విధంగా చేశారో అంతుపట్టని ప్రశ్నగా మిగిలింది. ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని ఎవరు ఏ విధులు నిర్వర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది.

# శిథిలావస్థకు చేరిన నూతన ఎక్సైజ్‌శాఖ భవనం

**నేలకొండపల్లి, జూలై 22 (ప్రభాతవార్త):** నేలకొండపల్లి నందు ఎక్సైజ్‌శాఖ నూతన భవనంను నిర్మించిన కాంట్రాక్టర్ పై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. సోమవారం నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ మండల కమిటీ నాయకుల బృందం నూతనంగా నిర్మించిన ఎక్సైజ్‌శాఖ భవనంను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ గత కొన్నేళ్ళుగా ఎక్సైజ్‌శాఖకు నూతన భవనం లేకపోవడంతో అద్దె భవనాలలో ఉంటూ అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ఈ క్రమంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఎక్సైజ్‌శాఖ అధికారుల ఒత్తిడి మేరకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని ఆయన చెప్పారు. ప్రభుత్వం





టెండర్ ద్వారా భవనం నిర్మాణాన్ని చేసిన కాంట్రాక్టర్ ఆభవనాన్ని ఎక్సైజ్‌శాఖకు అప్పగించకుండా కాలయాపన చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఏళ్ళు గడుస్తున్నా నేటికి సంబంధిత ఎక్సైజ్‌శాఖకు నూతన భవనాన్ని అప్పగించలేదని ఆయన చెప్పారు. భవనం నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడంతో భవనం బేస్మెంట్ నెర్రలు బారి శిథిలావస్థకు చేరిందని ఆయన చెప్పారు. ఈ కారణంగానే ఎక్సైజ్ అధికారులు నూతన భవనాన్ని తీసుకునేందుకు అంగీకరించటం లేదని ఆయన చెప్పారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం,



సంబంధిత అధికారులు, ప్రభుత్వ అసమర్ధత కారణంగా లక్షల రూపాయలు వెచ్చించి భవనం నిర్మించినా ఫలితం లేకుండా పోయిందని ఆయన చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నూతన ఎక్సైజ్ భవనం నిర్మాణంలో జరిగిన అవకతవకల పై ఉన్నతాధికారులు విచారణ జరిపి, నాణ్యతా ప్రమాణాలు ఏమాత్రం పాటించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, నూతన భవనాన్ని తగిన మరమ్మత్తులు చేసి ఎక్సైజ్‌శాఖ అధికారులకు అప్పగించి వినియోగంలోకి తీసుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మందడపు మురళీకృష్ణ,

# కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం



**ఎమ్మెల్యే కోరం కనకయ్య**

కామేపల్లి, జూలై 22 (ప్రభాతవార్త): అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. కామేపల్లి రైతు వేదికలో తహశీల్దార్



సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు కొండంత బ. ం న అన్నారు. మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ 55మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీపీ బానోత్ సునీత, ఎంపీడీవో జి.రవీందర్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, వైఎస్ ఎంపిపి అజ్మీరవిజయలక్ష్మీ, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, గుగులోతు గబ్రునాయక్, సునీతా, మాజీ సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, ఆర్ఐ సక్రు నాయక్, ఏవో బి.తారాదేవి, ఎస్సై బి.సాయికుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, షేక్ ఖతే అహ్మద్, మాజీ ఎంపిపి మాలోత్ సరిరాంనాయక్, మాజీ సర్పంచ్ అజ్మీర రాందాసు నాయక్, నల్లమోతు వెంకటనర్స య్య, పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలి...

**కామేపల్లి, జూలై 22 (ప్రభాతవార్త):** సీతారామ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలని అన్నారు. సోమవారం కామేపల్లి మండల కేంద్రంలో గుండా బిక్షారెడ్డి భవన్‌లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన కామేపల్లి, కారేపల్లి మండలాల రైతు సంఘం సంయుక్త సమావేశంలో రాంబాబు, కృష్ణలు పాల్గొని మాట్లాడుతూ.... 2005 డిసెంబర్ 31న శంఖుస్థాపన జరిగిన దుమ్ముగూడెం ప్రాజెక్టు 20 సంవత్సరాల కాలంలో పూర్తి చేయకపోవడం ప్రభుత్వాల వైఫల్యం అన్నారు. దుమ్ముగూడెం



ప్రాజెక్టు పేర్లు మార్చిడి తప్ప సాగునీరు అందించిన పరిస్థితి లేదని, రోళ్ళపాడు అనుసంధానం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే ప్రాజెక్టు తగినన్ని నిధులు కేటాయింపు లేకపోవడంతో పూర్తి కాలేదని అన్నారు. పాపకొలు గుట్టల ప్రాంతంలో ప్రధాన కాల్వల నిర్మాణం ఆగిపోయిందని తక్షణమే ప్రధాన కాల్వల పనులు ప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలని కోరారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం కాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి అవసరమైన పద్ధతిలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, రైతు సంఘం సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం, రైతు సంఘం కామేపల్లి మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ, కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు, సీపీఎం కారేపల్లి మండల కార్యదర్శి కుందనపల్లి నరేంద్ర, కామేపల్లి మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, భూ నిర్వాసితుల సంఘం నాయకులు వెంకన్న, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**కామేపల్లి, జూలై 22 (ప్రభాతవార్త):** ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో పవిత్రమైనదని కామేపల్లి మండల విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వర్లు అన్నారు. ఇటీవల జరిగిన బదిలీలు, పదోన్నతులలో కామేపల్లి మండలం నుంచి ఇతర మండలాలకు వెళ్ళిన ఉపాధ్యాయులకు గోవిందరాల కాంప్లెక్స్‌లో సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి బుగ్గినేని నాగేశ్వరరావు మాట్లాడుతూ.... బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గోవిందరాల కాంప్లెక్స్ పరిధిలోదాదాపు 21



శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి శ్రీనివాసరావు, కత్తి నెహ్రూ, కే.కుమార్‌స్వామి, ఎన్‌కె నాగుల్‌మీరా, ఎస్.నాగిరెడ్డి, జె.తోటమళ్ళ పాపారావు, దేవానింగ్, టీ.పవన్, బి.శాంతి, పొట్ల




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు చేపట్టండి



**నేలకొండపల్లి, జూలై 22 (ప్రభాతవార్త):** ప్రస్తుతం వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి.మాలతి వెల్లడించారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలని ఆమె చెప్పారు. సోమవారం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి.మాలతి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండాతీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యాధికారులు, సిబ్బందికి ఆమె వివరించి చెప్పారు. ఆసుపత్రి ఆవరణలో చేపడుతున్న పారిశుద్ధ్యం చర్యల గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆమె ఆదేశించారు. వైద్య సిబ్బందికి ఆమె పలు సూచనలు చేసారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన రక్త పరీక్షలు చేసి తగిన వైద్యం అందించాలని ఆమె చెప్పారు. బిపి, షుగర్ రోగులకు పరీక్షలు చేసి మందులు ఇవ్వాలని ఆమె చెప్పారు. వర్షాకాలం దృష్ట్యా వైద్య సిబ్బందికి నిర్దేశించిన గ్రామాలను సందర్శించి జ్వర పీడితులను గుర్తించి చికిత్సలు అందించాలని ఆమె చెప్పారు. ఏమైనా ప్రమాదకర పరిస్థితులు ఉన్నయెడల వైద్యాధికారికి తెలియచేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్, పిహెచ్‌సి హెచ్‌ఇవో బి.వీరన్న, ల్యాబ్‌టెక్నీషియన్ ఈగా అనీల్‌కుమార్, సిహెచ్‌సి, పిహెచ్‌సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ ఆశయాల సాధనకు ఉద్యమించాలి



**నేలకొండపల్లి, జూలై 22 (ప్రభాతవార్త):** సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జాతీయ నాయకుడు రాయల చంద్రశేఖర్ ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బండెల వెంకయ్య పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి నందు సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జాతీయ కం ట్రోల్ కమిటీ చైర్మన్, అమరజీవి రాయల చంద్రశేఖర్ సంతాపసభ జరిగింది. తొలుత రాయల చంద్రశేఖర్ మృతికి పలువురు సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు సంతాపం ప్రకటించారు. ఈ సభలో బండెల వెంకయ్య మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రాయల చంద్రశేఖర్ నిరంతరం పోరాటాలు చేసారని ఆయన చెప్పారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, నకిలీ విత్తనాలు అరికట్టాలని, కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని, రైతుల అప్పులు అన్నింటిని ఏకకాలంలో ఒకేసారి ప్రభుత్వాలు మాఫీ చేయాలని, స్వామినాధన్ కమిటీ సిఫారస్‌లను అమలు చేయాలని రాయల చంద్రశేఖర్ ఉద్యమాలు చేసారని ఆయన చెప్పారు. అలాగే, సమాజంలోని అసమానతలు, నిర్బంధాల పైన చంద్రశేఖర్ అనేక పోరాటాలు చేసారని ఆయన చెప్పారు. నిరంతరం రైతాంగం, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు జరిపిన రాయల చంద్రశేఖర్ అకాల మృతి రైతులకు, పేద ప్రజలకు తీవ్ర నష్టదాయకమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పగిడికత్తుల రామదాసు, పగిడికత్తుల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు,

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించండి

## అధికారులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశాలు





**ఖమ్మం, జులై 22, ప్రభాతవార్త:**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుకలు ప్రాదాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్‌తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాదాన్యతనిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. స్వీకరించిన అర్జీలను పరిష్కారం, తిరస్కరణకు గురైతే కారణం అర్జీదారునికి తెలుపాలన్నారు. ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను పరిష్కారానికి ఆదేశిస్తూ సంబంధిత అధికారులకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు. కొణిజర్ల మండలం అమ్మపాలెం నుండి ఉసికల చిన్నరాములు, తనకు దళితబంధు మంజూరు రెండో విడత మొత్తం ఇప్పించగలందులకు కోరగా, ఎస్సి కార్పొరేషన్ ఇడిని తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. పి.చంద్రకళ, జూనియర్ లెక్చరర్, తాను మధిర నుండి ఖమ్మం బదిలీ అయినట్లు కేంద్రీయ విద్యాలయంలో తన పిల్లలకు సీట్లు ఇప్పించగలందులకు కోరగా కేంద్రియ విద్యాలయం ప్రిన్సిపాల్‌ని పరిశీలించి తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం కారేపల్లి గ్రామం నుండి పి.మహేష్ తాను దివ్యాంగుడనని చేయూత పెన్షన్ మంజూరుకు కోరగా డిఆర్డీవోని తగుచర్యకై ఆదేశించారు.చింతకాని మండలం నాగులవంచ గ్రామం నుండి నెల్లూరి ఇంద్ర తన భర్త శ్రీనివాసరావు నవంబర్ 2014లో చనిపోయినట్లు తనకు చేయూత పెన్షన్ మంజురూకు కోరగా, డిఆర్డీవోని తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్టకోట గ్రామం నుండి బోడా బాబు సర్వేనెం.39లో 12కుంటల భూమి తన అనుమతి లేకుండా భూక్యా మాదా పేరుపై వచ్చిందని అట్టి పాస్‌బుక్ రద్దు చేసి తన పేరున ఇవ్వగలందులకు కోరగా, తహాసిల్దార్‌ని విచారణకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం స్థానిక శ్రీనివాసనగర్ నుండి యు.దేవి తనకు జీవో 58 ద్వారా ఇంటిస్థలం ఇచ్చియున్నారని, అట్టి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకొనుటకు మంజూరు ఇవ్వగలందులకు కోరగా జెడ్పి సిఈఓని పరిశీలించి తగు చర్యకై ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం నుండి కె.సుభద్ర తమకు ప్రభుత్వం 1.14ఎకరాల భూమి ఇచ్చినట్లు అట్టి భూమి తమ స్వాదీనంలోనే ఉందని పట్టా పాస్‌బుక్ ఇప్పించగలందులకు కోరగా తహాశీల్దార్‌ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఈవో ఎస్.వినోద్, జిల్లా అధికారులు, వివిధశాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు పార్టీ శ్రేణులు అండగా ఉండాలి

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అండగా యువజన కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. భద్రాచలంలో వరదల సమీక్షలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజులతో కలిసి బూర్గంపహాడ్ మీదుగా వెళ్తున్న ఆయన మార్గమధ్యలో పాత గొమ్మూరు వద్ద ఆగి గోదావరి వరదలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. మండలంలోని లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ వారికి సహాయ సహాకారాలు అందిచాలని కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్ళాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే క్రమంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో జమలారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గ బీ.బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, బూర్గంపహాడ్ టౌన్ అధ్యక్షుడు మందా నాగరాజు, ప్రముఖ అడ్వకేట్ భజన సతీష్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు భజన ప్రసాద్, దాసరి సాంబ తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం వద్ద పరవళ్ళు తొక్కుతున్న గోదావరి

## -పర్ణశాల వద్ద రోడ్డుపైకి వచ్చిన గోదావరి వరద
## -బైరాగులపాడు,సున్నంబట్టి గ్రామాల మధ్య వరద నీరు చేరడంతో రాకపోకల అంతరాయం
## -గోదావరి నది పరివాహక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారుల ప్రయత్నాలు





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. గత వారం రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది నీటిమట్టం రోజు రోజుకు పెరగడంతో భద్రాచలం వద్ద 50 అడుగుల నీటిమట్టానికి చేరింది. పర్ణశాల, దుమ్ముగూడెం ప్రాంతాల గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. నది పరివాహక గ్రామాలైన బైరాగులపాడు, సున్నంబట్టి గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై వరద నీరు చేరడంతో గత మూడు రోజులుగా ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా ... గోదావరి బ్యాక్ వాటర్ పర్ణశాల గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారిపైకి చేరింది. దీంతో పర్ణశాలకు వెళ్ళే రాకపోకలు నిలిచిపోయాయి. పక్కనే ఉన్న 33/11 పర్ణశాల విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపానికి వరద నీరు చేరింది. మరో రెండు అడుగులు గోదావరి నీటిమట్టం పెరిగినట్లు అయితే సబ్‌స్టేషన్‌లోకి వరద నీరు వచ్చే ప్రమాదం పొంచిఉంది. దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో ముత్యాలరావు, సీఐ అశోక్‌బాబులు గోదావరి ముంపు గ్రామాలను సందర్శించి ప్రజలను అప్రమత్తం చేశారు. మూడవ ప్రమాద హెచ్చరిక జారీ అయితే తప్పనిసరిగా పునరావాస కేంద్రాలకు తరలిరావాలని ఆ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పర్ణశాలలోని సీతమ్మవారి నారచీరల ప్రదేశం మొత్తం నీటమునిగింది. దుమ్ముగూడెం మండలంలోని అనేక వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. అనేక చెరువులు నీటితో కళకళలాడుతూ నీటితో అలుగు పోసుకుంటున్నాయి. భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెంమండలంలోని తూరుబాక, రేగుబల్లి, గంగోలు గ్రామాల వద్ద గోదావరి నీరు ప్రధాన రహదారి దగ్గరకు వచ్చింది. మరో మూడు అడుగులు పెరిగితే ఆయా గ్రామాల ప్రధాన రహదారిపై వరద నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడనుంది. దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ అదికారులతో కలిసి సున్నంబట్టి గ్రామాన్ని సందర్శించారు. వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గోదావరి నీటిమట్టం అంతకుఅంతకు పెరుగుతుండడంతో సురక్షిత ప్రాంతానికి తరలి వెళ్లేందుకు పునరావాస కేంద్రాలకు వెళ్లేందుకు అధికారుల సూచనలను పాటించి సహకరించాలని గ్రామప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

# భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం లెక్కింపు


## -40 రోజుల ఆదాయం రూ.1,21,44,579

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో గల హుండీల ద్వారా సమకూరిన ఆదాయాన్ని సోమవారం దేవస్థానం ఆవర ణంలోని చిత్ర కూట మండ పంలో కార్య నిర్వహణాధికారి ఎల్. రమాదేవి పర్యవేక్షణలో లెక్కించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. శ్రీస్వామి వారి హుండీ ఆదాయం చివరిసారిగా జూన్ 12వ తేదీన లెక్కించడం జరిగిందని, 40 రోజుల హుండీ ఆదాయం రూ.1,21,44,579లు సమకూరినట్లు వెల్లడించారు. అదేవిధంగా ఇందులో బంగారం 104 గ్రాములు, వెండి 805 గ్రాములు, యూ.ఎస్.డాలర్స్ 18 3, మయన్వార్ క్యాట్స్ 1000, కత్తర్ రియాల్స్ 3, అరబ్ ధిరామ్స్ 20, కెనడా డాలర్స్ 50, నెపాల్ రూపీస్ 10 సమకూరినట్లు తెలియజేశారు.

# ఏపీవోను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్సీవో



**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఖమ్మం రీజియన్ గురుకులాల సమన్వయాధికారిగా సోమవారం ఐటిడిఏ ఆర్‌సీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి అందుబాటులో లేనందున ఏపీవో డేవిడ్‌రాజును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# గోదావరి పరివాహక ప్రాంతాలలో పర్యటించిన డిఎస్పీ

**అశ్వాపురం,జులై22,ప్రభాతవార్త.**
భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం పెరిగి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసినందున మండలంలోని గోదావరి వరద ముంపు ప్రాంతాలైన అమ్మగారిపల్లి కుమ్మరిగూడెం పాములపల్లి బట్టీలగుంపు గ్రామాలలో సోమవారం మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రవీందర్‌రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా ముంపు ప్రాంతాల ప్రజలకు డీఎస్పీ పలు సూచనలు చేశారు.గోదావరి వరదలు పెరిగే అవకాశం వున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఏ క్షణానైనా పునరావాస కేంద్రాలకు వెళ్ళేందుకు సిద్దంగా వుండాలని ముందస్తు చర్యలలో భాగంగా పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.ఇంట్లో వస్తువులను ఖరీదైన సామాగ్రిని భద్రపర్చుకోవాలని తెలిపారు.అత్యవసర పరిస్థితిలో 100కు కాల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ స్వర్ణ ఆర్ఐలు రాజేశ్వరరావు నాగమణి అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి ఎస్సైలు సురేష్‌ఖ తిరుపతిరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







